

42 శాతం రిజర్వేషన్ ఇచ్చే ఎన్నికలకు పోవాలనే తపన ఉంది

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



రెయిన్ అలర్ట్.. ఏపీలో పిడుగులతో కూడిన భారీ వర్షాలు

సంపుటి : 03 సంచిక : 245 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, శుక్రవారం 17-10-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధిని కూటమి ప్రభుత్వం గాలికొదిలేసింది

### నకిలీ మద్యం కేసులో ఉన్నది లోకేష్, ఎంపీ: దేవినేని అవినాష్

ఏపీలో ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వైఎస్సార్‌సీపీ నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ నాయకులు దేవినేని అవినాష్.

తప్పుడు కేసులతో బీసీ నాయకుడు జోగి రమేష్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు అంటూ ఆరోపించారు.



ఏపీలో ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వైఎస్సార్‌సీపీ నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ నాయకులు దేవినేని అవినాష్. తప్పుడు కేసులతో బీసీ నాయకుడు జోగి రమేష్‌ను మిగతా 2లో

## ప్రధాని మోడీని కర్మయోగిగా చూస్తాం



మోదీ ఒక కర్మయోగి.. ఆయన రెండు తరాలను నడుపుతున్నారు: పవన్ కల్యాణ్

ప్రధాని మోదీపై ని పవన్ కల్యాణ్ ప్రశంసల వర్షం

ఫలితం ఆశించని కర్మయోగి మోదీ అని కితాబు

కూటమి ప్రభుత్వం కనీసం 15 ఏళ్లు కొనసాగాలని ఆకాంక్ష మిగతా 2లో

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలది డబుల్ ఇంజిన్ కాదు, బుల్లెట్ ట్రైన్ సర్కార్

### ఆయన ఏ కార్యక్రమం చేపట్టినా విజయమే

కర్నూలులో 'సూపర్ జీఎస్టీ' సభలో ప్రధాని మోదీపై మంత్రి లోకేశ్ ప్రశంసలు

నరేంద్ర మోదీ పేరుకు విజయం అన్నదే అర్థమని కితాబు

ప్రధాని సహకారంతోనే విశాఖ ఉక్కు, రైల్వే జోన్ సాధ్యమయ్యాయని వెల్లడి

సభకు హాజరైన ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ఏపీ వంటకాలే కాదు ఏపీలో పెట్టుబడులకూ ఘాటు ఎక్కువే.. మంత్రి లోకేశ్



కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలోని ప్రభుత్వాల కలయిక డబుల్ ఇంజిన్ సర్కార్ కాదని, ఇది డబుల్ ఇంజిన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ అని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ అభివర్ణించారు. మిగతా 2లో

## పాక్ నుంచి ట్రంప్ కుమారుడికి డబ్బు ముడుతోంది



ఆ డబ్బు కోసమే భారత్ తో అమెరికా బంధాన్ని తెంచేస్తున్నాడని ఆరోపణ

40 ఏళ్ల దౌత్య సంబంధాలను వదులుకున్నాడని ఫైర్

చైనాను ఎదుర్కోవడంలో అమెరికాకు అత్యంత కీలక భాగస్వామి భారత్

40 సంవత్సరాలుగా భారత్ తో అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతోందని అగ్రరాజ్యానికి చెందిన మాజీ రాయబారి రహమ్ ఇమాన్యుయేల్ పేర్కొన్నారు. మిగతా 2లో

## తదుపరి లక్ష్యం చైనాయే



రష్యా నుంచి చమురు కొనుగోళ్లు ఆపేస్తామన్న ప్రధాని మోదీ

ఈ విషయాన్ని వెల్లడించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేస్తామని మిగతా 2లో

## పాక్, అఫ్గాన్ మధ్య మళ్లీ ఘర్షణ



15 మంది పౌరులు మృతి.. 100 మందికి గాయాలు

పాక్ సైన్యం కాల్పుల్లో 50 మంది తాలిబన్లు బలి!

ఇస్లామాబాద్: ఒకప్పటి సన్నిహిత మిత్రదేశాలైన మిగతా 2లో



## ప్రతి భారతీయుడి బాగు కోసం

# శ్రీశైలంలో ప్రార్థించాను

### మల్లికార్జునస్వామిని దర్శించుకున్న మోడీ

### ఘనస్వాగతం పలికిన చంద్రబాబు, పవన్

### రాష్ట్రంలో రూ. 13,429 కోట్లతో అభివృద్ధి పనులు..

### రెండు ప్రాజెక్టులు జాతికి అంకితం

ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ



మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో, మంచి ఆరోగ్యంతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి ప్రధాని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నంద్యాల జిల్లాలోని శ్రీశైలం క్షేత్రానికి చేరుకున్న ప్రధాని మోదీకి ఆలయ అధికారులు, అర్చకులు ఘనస్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయాల ప్రకారం ప్రధాని వివిధ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటిగా, అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటిగా విరాజిల్లుతున్న ఈ క్షేత్రం యొక్క విశిష్టతను, చారిత్రక ప్రాముఖ్యతను అర్చకులు ప్రధానికి వివరించారు. మిగతా 2లో

శ్రీశైల మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ప్రధాని మోదీ

దేశ ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేక పూజలు చేసినట్టు వెల్లడి

ప్రధాని వెంట సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

శ్రీ శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించిన ప్రధాని

మల్లన్నను దర్శించుకున్న నాలుగో ప్రధానిగా నరేంద్ర మోదీ

రూ.13,430 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు.

దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో, మంచి ఆరోగ్యంతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి ప్రధాని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నంద్యాల జిల్లాలోని శ్రీశైలం క్షేత్రానికి చేరుకున్న ప్రధాని మోదీకి ఆలయ అధికారులు, అర్చకులు ఘనస్వాగతం పలికారు.

## 'సుగాలి ప్రీతి కేసు సీబీఐకి అప్పగిస్తామన్నారు.. ఏమైంది?'



- టీడీపీ అంటే తెలుగు దురహంకార పార్టీ అని ధ్వజమెత్తారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి.
- మహిళలను అవమానించడమే టీడీపీ నేతల అలవాటుగా పెట్టుకున్నారని ఆమె విమర్శించారు.
- జీడీ నెల్లూరు వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త కృపాలక్ష్మి కోసం ఎమ్మెల్యే థామస్ నీచంగా మాట్లాడరని, మహిళలను అవమానించినా చంద్రబాబు ఏమి అనరు అనే ధైర్యంతో రెచ్చిపోతున్నారని వరుదు కళ్యాణి మండిపడ్డారు. మిగతా 2లో

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



- వెంకటాపూర్ మండల కేంద్రంలోని బీసీ కాలనీలో బయ్యా ప్రమీల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) పాల్గొని ఇల్లు ప్రారంభించారు.
- ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల జీవనోపాధికి చిహ్నంగా నిలిచిందని పేర్కొన్నారు. మిగతా 2లో

హాజరైన ప్రధాని మోదీ, గవర్నర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ప్రధాని మోదీ దేశానికి దొరికిన అదృష్టమన్న ముఖ్యమంత్రి చంద్రబాబు

జీఎస్టీ తగ్గింపుతో 99% వస్తువులు 5% పన్ను పరిధిలోకి వచ్చాయని స్పష్టీకరణ

కర్నూలు, కడప ప్రజలకు సీఎం చంద్రబాబుగుడ్ న్యూస్ తెలిపారు.

ప్రధాని మోడీ సమక్షంలోనే ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.

కర్నూలులో త్వరలోనే హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

కర్నూలులో నిర్వహించిన జీఎస్టీ బహిరంగ సభలో ప్రధాని మోడీ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో చంద్రబాబు కలిసి పాల్గొన్నారు.

కడపలో స్టీల్ ప్లాంట్, స్పేస్ సిటీని ఏర్పాటు చేస్తామన్నారు.

ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, రాయలసీమలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## కర్నూలులో త్వరలోనే హైకోర్టు బెంచ్ ఏర్పాటు

### ఇది ప్రారంభం మాత్రమే: సీఎం చంద్రబాబు

### డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రానికి రెట్టింపు ప్రయోజనం

### సూపర్ సేవింగ్స్ ఆరంభమేనని, మరిన్ని పథకాలు రాబోతున్నాయి

### కర్నూలులో 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' భారీ బహిరంగ సభ

కర్నూలు, కడప ప్రజలకు సీఎం చంద్రబాబుగుడ్ న్యూస్ తెలిపారు. ప్రధాని మోడీ సమక్షంలోనే ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. కర్నూలులో నిర్వహించిన జీఎస్టీ బహిరంగ సభలో ప్రధాని మోడీ, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో చంద్రబాబు మిగతా 2లో

"సరైన సమయంలో సరైన చోట సరైన వ్యక్తిగా ప్రధాని మోడీ ఓ విశిష్టమైన వ్యక్తి.. 21వ శతాబ్దపు నేత. ఎందరో ప్రధానమంత్రులతో కలిసి పని చేసినా మోదీ లాంటి వ్యక్తిని చూడలేదు.



## మావోయిస్టు నెట్‌వర్క్ కూలిపోతోంది



- మహారాష్ట్రలోని గడ్చిరోలి ప్రాంతంలో మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు సహా 61 మంది ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో లొంగిపోయిన విషయం తెలిసిందే.
- ఈ పరిణామంపై కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. మిగతా 2లో

## పాక్ నుంచి ట్రంప్ కుమారుడికి డబ్బు ముడుతోంది

ఈ కీలకమైన భాగస్వామ్యాన్ని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన అహంభావంతో, తన స్వార్థం కోసం దెబ్బతీసుకున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రంప్ కుమారుడికి పాకిస్తాన్ నుంచి పెద్ద మొత్తంలో డబ్బు ముడుతోందని ఆరోపిస్తూ.. ఈ డబ్బు కోసమే ట్రంప్ భారత్ పై కక్ష కట్టారని పేర్కొన్నారు. తన స్వార్థం కోసం అమెరికా ప్రయోజనాలను కూడా పక్కన పెడుతున్నారని విమర్శించారు.చైనాను ఎదుర్కోవడంలో అమెరికాకు అత్యంత కీలకమైన, నమ్మకమైన భాగస్వామి భారతదేశమేనని ఇమాన్యుయేల్ చెప్పారు. ఆ విషయాన్ని గుర్తించకుండా అధ్యక్షుడు ట్రంప్ అహం చూపిస్తున్నారు. భారత్ పాక్ ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిర్చింది తానేనని ట్రంప్ చేసుకుంటున్న ప్రచారాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ తోసిపుచ్చడమూ ఓ కారణమేనని చెప్పారు. కాగా, రహమ్ ఇమాన్యుయేల్ గతంలో జపాన్ కు అమెరికా రాయబారిగా వ్యవహరించారు. ఈ క్రమంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో అమెరికా, భారత్ సంబంధాలపై ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

## తదుపరి లక్ష్యం చైనాయే

భారత ప్రధాని నరేంద్ర మోదీ తనకు హామీ ఇచ్చారని ఆయన వెల్లడించారు. ఈ నిర్ణయం మాస్కోను ఆర్థికంగా ఏకాకిని చేసే అంతర్జాతీయ ప్రయత్నాల్లో ఒక 'పెద్ద ముందడుగు' అని ఆయన అభివర్ణించారు. వైట్‌హౌస్‌లో విలేకరులతో మాట్లాడుతూ ట్రంప్ ఈ కీలక విషయాన్ని తెలిపారు. "భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడంపై నేను సంతోషంగా లేను. అయితే, ఇకపై కొనబోమని ఈరోజు ఆయన (మోదీ) నాకు హామీ ఇచ్చారు" అని ట్రంప్ పేర్కొన్నారు. దీని తర్వాత చైనాను కూడా ఇదే విధంగా ఒప్పిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఉక్రెయిన్‌తో యుద్ధం కొనసాగిస్తున్న నేపథ్యంలో రష్యా చమురు ఆదాయానికి గండికొట్టేందుకు వాషింగ్టన్ తీవ్రంగా ప్రయత్నిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఒకవేళ భారత్ ఈ నిర్ణయం తీసుకుంటే, అది ప్రపంచ ఇంధన దౌత్యంలో ఒక కీలక మలుపు అవుతుంది. రష్యాకు అతిపెద్ద ఇంధన వినియోగదారులలో ఒకటైన భారత్ వైఖరి మారితే, ఇతర దేశాలపై కూడా దాని ప్రభావం పడే అవకాశం ఉంది.అయితే, డొనాల్డ్ ట్రంప్ చేసిన ఈ ప్రకటనపై వాషింగ్టన్‌లోని భారత రాయబార కార్యాలయం నుంచి తక్షణమే ఎలాంటి స్పందన రాలేదు. ప్రధాని మోదీ నిజంగానే అలాంటి హామీ ఇచ్చారా? అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. కాగా, ఈ ప్రక్రియ ఒకేసారి పూర్తికాదని, దీనికి కొంత సమయం పడుతుందని, అయితే త్వరలోనే ఇది ముగుస్తుందని ట్రంప్ తన వ్యాఖ్యలకు జోడించారు.

## పాక్, అఫ్ఘాన్ మధ్య మళ్లీ ఘర్షణ

పాకిస్తాన్, అఫ్ఘనిస్తాన్ కయ్యానికి కాలు దువ్వుతున్నాయి. ఇరుదేశాల సరిహద్దుల్లో మళ్లీ ఘర్షణ జరిగింది. కాందహార్ ప్రావిన్స్‌లో మంగళవారం అర్ధరాత్రి పాక్ సైన్యం, తాలిబన్ ఫైటర్ల మధ్య కాల్పులు జరిగాయి. తర్వాత ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘటనలో 15 మంది సాధారణ పౌరులు మరణించారు. 100 మందికిపైగా గాయపడ్డారు. క్షతగ్రాతుల్లో 80 మందికిపైగా మహిళలు, చిన్నారులే ఉన్నారు. పాక్ దాడిలో దాదాపు 50 మంది తాలిబన్లు మరణించినట్లు సమాచారం. సరిహద్దుల్లో ఘర్షణ నానాటికీ ముదురుతుండడంతో పాక్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఖతార్, సౌదీ అరేబియా ప్రభుత్వాలను ఫోన్‌లో సంప్రదించింది. అఫ్ఘన్ సరిహద్దుల్లో శాంతి నెలకొనేలా మధ్యవర్తులుగా వ్యవహరించాలని, వెంటనే జోక్యం చేసుకొని తాలిబన్లను ఒప్పించాలని కోరింది.

## నాకు రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఇస్తానని చెప్పారు

టాస్క్ ఫోర్స్ పోలీసులు వెళ్లారు.ఈ క్రమంలో కొండా సురేఖ కూతురు సుస్మిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కాగా తాజాగా ఈ ఇష్యూపై కొండా సురేఖ భర్త, కాంగ్రెస్ నాయకుడు కొండా మురళి స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డితో తమకు ఎలాంటి వైరుధ్యాలు లేవని చెప్పారు. రాజశేఖర్ రెడ్డి తరవాత తెలంగాణకు అంతటి వ్యక్తి రేవంత్ రెడ్డి అనుకున్నామని ఆయన సీఎం కావాలని కోరుకున్నామని చెప్పారు. ఎవరైనా సృష్టిస్తే దానికి తాను బాధ్యుడిని కానని చెప్పారు. వరంగల్ లో పార్టీ మీటింగ్ ఉందని దానికోసమే వచ్చానని చెప్పారు. ఇంటివద్ద ఏం జరిగిందో తనకు పూర్తిగా తెలియదని చెప్పారు. ఓఎస్‌డీ సుమంత్ విషయం కూడా తనకు తెలియదని అన్నారు. పార్టీ మీటింగ్ కు కొండా సురేఖ కూడా వస్తున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి తనకు ఎమ్మెల్సీ పదవి ఇస్తానని హామీ ఇచ్చారని అన్నారు. తను ఇవ్వటంలేదని ఒకసారి కూడా సెక్రటేరియట్‌కు వెళ్లలేదని ఇకపై కూడా వెళ్లనని చెప్పారు.

### 'సుగాలి ప్రీతి కేసు సీబీఐకి అప్పగిస్తామన్నారు.. ఏమైంది?'

టీడీపీ అంటే తెలుగు దురహంకార పార్టీ అని ధ్వజమెత్తారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి. మహిళలను అవమానించడమే టీడీపీ నేతల అలవాటుగా పెట్టుకున్నారని ఆమె విమర్శించారు. జీడీ నెల్లూరు వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త కృపాలక్ష్మి కోసం ఎమ్మెల్యే థామస్ నీచంగా మాట్లాడరని, మహిళలను అవమానించినా చంద్రబాబు ఏమి అనరు అనే ధైర్యంతో రెచ్చిపోతున్నారని వరుదు కళ్యాణి మండిపడ్డారు. ' టీడీపీ నేతల వాళ్ల ఇంట్లో ఆడవాళ్లని అంటే ఎలా ఉంటుంది. దళిత మహిళ అని కూడా చూడకుండా వ్యక్తిత్వ హననం చేశారు. ఈ ఘటనను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. తక్షణమే కృపాలక్ష్మికి ఎమ్మెల్యే థామస్ క్షమాపణ చెప్పాలి. కృపాలక్ష్మి నిజాలు మాట్లాడితే ఆమెపై దాడి చేస్తున్నారు. చంద్రబాబు హయాంలో టీడీపీ నేతలు కాలకేయుల్లా ప్రవర్తిస్తున్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి జనసేన మహిళ నేత వీడియోలు తీయించాడు..డబ్బులు ఎరవేసి వీడియోలు తీయించారని కోట వినూత ఆరోపించారు. తప్పుడు పనులు చేసిన వారిపై పోలీసులను ఉపయోగించడం లేదు. సుగాలి ప్రీతి తల్లిని నిర్బంధించడానికి మాత్రం పోలీసులను వాడుతున్నారు. సుగాలి ప్రీతి తల్లిని అడ్డం పెట్టుకొని పవన్ ఓట్లు దండుకున్నారు.సుగాలి ప్రీతి కేసును సిబిఐకు ఇస్తామని ఎన్నికలకు ముందు పవన్ మాట్లాడారు. సుగాలి ప్రీతి తల్లికి న్యాయం చేయాల్సిన బాధ్యత బాబు పవన్ కళ్యాణ్‌కు లేదా?, సుగాలి ప్రీతి కేసులో సాక్ష్యాలు ఎప్పుడూ తారు సుగాలి ప్రీతి కేసులో సాక్ష్యాలు ఎప్పుడూ తారుమారయ్యాయి..?, ఎన్నికల్లో ఓట్ల కోసం సుగాలి ప్రీతి కేసును వాడుకున్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

వెంకటాపూర్ మండల కేంద్రంలోని బీసీ కాలనీలో ఐయ్యా ప్రమీల ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) పాల్గొని ఇల్లు ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల జీవనోపాధికి చిహ్నంగా నిలిచిందని పేర్కొన్నారు. పేదల పేదరికాన్ని నిర్మూలించాలనే సంకల్పంతోనే ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. "ఇందిరమ్మ ఇళ్లు పేదల కలల సాకార రూపం. ప్రజా ప్రభుత్వమే నిజమైన రైతు-కూలీలకు అండగా నిలుస్తోంది. రైతును రాజుగా చూడాలనే ధ్యేయంతోనే సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నాం," అని సీతక్క తెలిపారు.తొమ్మిది నెల్లలోనే రూ.21 వేల కోట్లతో రెండు లక్షల లోపు ఉన్న రైతుల రుణ మాఫీ, అలాగే రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేపట్టినట్లు వివరించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు కల్పించేందుకు ప్రభుత్వం మూడు విడతల్లో పద్దులు చేపడుతోందన్నారు. అలాగే ఏడు లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం, పదిహేడు లక్షల పాత రేషన్ కార్డుల్లో కొత్త సభ్యుల పేర్లను నమోదు చేయడం వంటి సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తున్నదని తెలిపారు.

## మావోయిస్టు నెట్‌వర్క్ కూలిపోతోంది

మహారాష్ట్రలోని గడ్చిరోలి ప్రాంతంలో మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు సహా 61 మంది ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో లొంగిపోయిన విషయం తెలిసిందే.ఈ పరిణామంపై కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. 'అమిత్ షా దృఢమైన సంకల్పానికి ఇది నిదర్శనం. అమిత్ షా అనుకున్నట్లు 2026 మార్చి నాటికి నక్సలిజం పూర్తిగా అంతం కావడం ఖాయం.అంతర్గత భద్రత పట్ల అమిత్ షా రాజీలేని వైఖరి, దృఢమైన అమలు స్పష్టమైన ఫలితాలను ఇస్తున్నాయి. ఆయన మాటలు ఇప్పుడు కార్యరూపం దాల్చుతున్నాయని చెప్పడానికి ఈ లొంగుబాటులే నిదర్శనం. ప్రధాని నరేంద్ర మోదీ దూరదృష్టి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశంలో శాంతి, భద్రత మరియు అభివృద్ధికి ఇచ్చిన హామీలను సాకారం చేస్తోంది. ఇకనైనా మావోయిస్టులు ఆయుధాలను వదిలి లొంగిపోవాలని పిలుపునిచ్చారు. మావోయిస్టు నెట్వర్క్ కూలిపోతోంది.. ప్రాణాలు మీదకు తెచ్చుకోవద్దని చెప్పారు.

### 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే ఎన్నికలకు పోవాలనే తపన ఉంది

మంత్రి కొండా సురేఖ అంశంపై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ఇన్‌ఛార్జ్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఎక్కడో కమ్యూనికేషన్ లోపంగా కనిపిస్తున్నదన్నారు. ఈ విషయంపై క్లారిటీ వస్తుందని మహేష్ గౌడ్ అన్నారు.కాగా, సుప్రీం కోర్టు తీర్పుపై మహేష్ గౌడ్ స్పందిస్తూ.. హైకోర్టులో కేసుకి సమయం ఉందని.. చెప్పారు. హైకోర్టులోనే తేల్చుకుంటామన్నారు. బీసీ రిజర్వేషన్ అంశం మీద కాంగ్రెస్ పార్టీ కమిట్మెంట్‌తో ఉందని.. వెనక్కి తగ్గేది లేదంటూ ఆయన స్పష్టం చేశారు. 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే ఎన్నికలకు పోవాలనే తపన ఉందని.. హై కోర్టులో పోరాడతామని మహేష్ గౌడ్ చెప్పుకొచ్చారు.

### రెయిన్ అలర్ట్.. ఏపీలో పిడుగులతో కూడిన భారీ వర్షాలు

ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడించారు. ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు.అనంతపురం, శ్రీ సత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో కొన్ని చోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. దక్షిణ కోస్తా తీరం వెంబడి 35 నుంచి 55 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెట్లు, భారీ హోర్డింగ్స్ వద్ద నిలబడవద్దని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు హెచ్చరించారు.

# ప్రతి భారతీయుడి బాగు కోసం శ్రీశైలంలో ప్రార్థించాను

అనంతరం ప్రధాని తన పర్యటనకు సంబంధించిన ఫోటోలను 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు.ఈ పర్యటనతో శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న నాలుగో భారత ప్రధానిగా నరేంద్ర మోదీ నిలిచారు. గతంలో జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు ఈ ఆలయాన్ని సందర్శించారు. ప్రధానిగా మోదీ శ్రీశైలానికి రావడం ఇదే తొలిసారి.ఆలయ దర్శనం తర్వాత ప్రధాని మోదీ శ్రీశైలంలో ఉన్న శ్రీ శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. 1677లో ఛత్రపతి శివాజీ మహారాజ్ ఈ క్షేత్రాన్ని సందర్శించిన దానికి గుర్తుగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి ధ్యాన మందిరాన్ని, శివాజీ విగ్రహాన్ని ప్రధాని పరిశీలించారు. కేంద్రం నిర్వాహకులు దాని ప్రాముఖ్యతను మోదీకి వివరించారు.అంతకుముందు కర్నూలు విమానాశ్రయానికి చేరుకున్న ప్రధానికి గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ స్వాగతం పలికారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ రాష్ట్రంలో పరిశ్రమలు, విద్యుత్, రోడ్లు, రైల్వేలు, రక్షణ, పెట్రోలియం వంటి పలు రంగాలకు చెందిన సుమారు రూ.13,430 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. నన్నూరు గ్రామంలో ఏర్పాటు చేసిన జీఎస్టీ సంస్కరణలపై జరిగే బహిరంగ సభలో కూడా ఆయన ప్రసంగించనున్నారు.కర్నూలు నుండి హెలికాప్టర్‌లో శ్రీశైలం బయలుదేరిన ప్రధాని మోడీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేకపూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.మల్లికార్జునస్వామి ఆలయంలో మోడీ రుద్రాభిషేకం చేయగా, భ్రమరాంబ అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజ చేశారు. ప్రధానితో పాటు కర్నూలు నుండి చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఒకే హెలికాప్టర్‌లో శ్రీశైలం వెళ్లారు. సున్నిపెంట హెలిప్యాడ్ వద్ద హెలికాప్టర్ ల్యాండ్ అవ్వడగా అక్కడ నుండి రోడ్డు మార్గంలో శ్రీశైలం చేరుకున్నారు. మోడీ పర్యటన నేపథ్యంలో ముందస్తుగానే శ్రీశైలంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భద్రత సైతం కట్టుదిట్టం చేశారు.ప్రధాని మోడీ నేడు కర్నూలు, శ్రీశైలంలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. కాగా ఇప్పటికే ఆయన కర్నూల్ ఎయిర్ పోర్ట్‌కు చేరుకున్నారు.మోడీకి ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, గవర్నర్ నజీర్ ఘనస్వాగతం పలికారు. అక్కడ నుండి ప్రత్యేక హెలికాప్టర్‌లో ప్రధాని శ్రీశైలం వెళ్లనున్నారు. శ్రీశైలంలో ప్రత్యేక పూజలు చేసి తరవాత శివాజీ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం అక్కడ నుండి కర్నూలుకు వెళ్లనున్నారు.మధ్యాహ్నం 2.30 గంటలకు కర్నూలు చేరుకుని రూ.13,400 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. తరవాత భారీ బహిరంగసభకు హాజరై ప్రసంగిస్తారు. మోడీ సభలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ సహా మంత్రులు సైతం పాల్గొంటారు. శ్రీశైల క్షేత్రాన్ని సందర్శించిన ప్రధాని నరేంద్ర మోదీప్రధానమంత్రి నరేంద్ర మోదీ శ్రీశైల మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. తన కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా ఆయన శ్రీశైల క్షేత్రాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయానికి చేరుకున్న ప్రధాని మోదీకి అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన గర్భగుడిలో మల్లికార్జున స్వామికి పంచామృతాలతో రుద్రాభిషేకం జరిపించారు. 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' పేరుతో గురువారం కర్నూలులో జరిగే బహిరంగ సభకు ప్రధాని మోదీ హాజరుకానున్నారు.ఏపీ పర్యటనకు వచ్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఢిల్లీ నుంచి నేరుగా కర్నూలు జిల్లాలోని ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి తొలుత ఆయన హెలికాప్టర్‌లో శ్రీశైలం మల్లన్న దర్శనా నికి వెళ్లేందుకు ఏర్పాట్లు చేశారు.ఈ క్రమంలో ఆయనతో పాటు సీఎం చంద్రబాబు , ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా వెళ్లాల్సి ఉంది. అయితే.. ప్రధానిని హెలికాప్టర్‌లో పంపించి.. వారు రోడ్డు మార్గంలో వెళ్లాలని భావించారు.అయితే.. ప్రధాన మంత్రి పర్యటన కాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రిగా సీఎం ఉండాలని పీఎంవో నుంచి వచ్చిన సమాచారంతో సీఎం చంద్రబాబు ప్రధానితో పాటు హెలికాప్టర్ ఎక్కివెళ్లేందుకు రెడీ అయ్యారు. ఇక, గవర్నర్, డిప్యూటీ సీఎంలు రోడ్డు మార్గంలో శ్రీశైలం వెళ్లేందుకు.. కాన్వాయ్‌లు రెడీ చేసుకున్నారు. అయితే.. ప్రధాని హెలికాప్టర్ ఎక్కుతున్న సమయంలో ఆశ్చర్యంగా.. ఆయనే పవన్ కల్యాణ్‌ను ఆహ్వానించారు. రండి.. అందరం కలిసి వెళ్దాం.. అని అన్నారు. కానీ, ప్రొటోకాల్ లో ఈ విషయం లేదు.దీంతో అధికారులు కూడా ఉలిక్కిపడ్డారు. కానీ, అక్కడికక్కడ ఎలాంటి నిర్ణయం తీసుకోలేక.. ప్రధానిని వారించే ప్రయత్నం చేయలేక పోయారు. ఈ హెలికాప్టర్‌లో ఏడుగురు ఎక్కే అవకాశం ఉంది. ప్రధాని, ఆయన భద్రతా సిబ్బంది ముగ్గురు ఉంటారు. ఇక, సీఎం చంద్రబాబు.. ఆయన భద్రతా సిబ్బందిలో ఒకరు ఉంటారు. ఇంక ఒకే ఒక్క సీటు ఖాళీ ఉంటుంది. దానిని జాగ్రత్తల కోసం ఉంచుతారు. కానీ, ప్రధాని పవన్‌ను ఆహ్వానించేసరికి.. సీఎం చంద్రబాబు సెక్యూరిటీ వెనక్కి తగ్గారు. దీంతో ప్రధాని పిలుపును అందుకున్న పవన్.. అదే హెలికాప్టర్లో శ్రీశైలం వెళ్లారు. అంతేకాదు.. ప్రధాని తనపక్క సీటులోనే పవన్‌ను కూర్చోవాలని చెప్పడం మరో విశేషం.కర్నూలులో నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' సభ వేదిక నుంచి ప్రధాని మోడీ వివిధ ప్రాజెక్టులను వర్చువలుగా ప్రారంభించారు.వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.

### శంకుస్థాపనలు:

**విద్యుత్ ట్రాన్స్ మిషన్ వ్యవస్థ - రూ. 2886 కోట్లు**

**ఓర్వకల్లు-కొప్పర్తి పారిశ్రామిక కారిడార్ - రూ. 4922 కోట్లు**

**కొత్త వలస - విజయనగరం మధ్య 4వ లైన్ - రూ. 493 కోట్లు**

**పెందుర్తి - సింహాచలం నార్త్ మధ్య**

**రైల్ ఫ్లైఓవర్ లైన్ - రూ. 184 కోట్లు**

**సబ్బవరం-షీలానగర్ జాతీయ రహదారి - రూ. 964 కోట్లు**

### ప్రారంభోత్సవాలు:

**రేణిగుంట - కడప - మదనపల్లె రోడ్డు - రూ. 82 కోట్లు**

**కడప - నెల్లూరు - చునియంపల్లి రోడ్లు - రూ. 286 కోట్లు**

**కనిగిరి బైపాస్ రోడ్ - రూ. 70 కోట్లు**

**గుడివాడ-నూజెండ్ల వద్ద 4లేన్ల రోడ్డు ఓవర్ బ్రిడ్జి - రూ. 98 కోట్లు**

**కల్యాణదుర్గం - రాయదుర్గం - మొలకలమూరు**

**రోడ్డు - రూ. 13 కోట్లు**

**పీలేరు - కలసూర్ నాలుగు లేన్ల రోడ్ - రూ. 593 కోట్లు**

**నిమ్మకూరులోని బీఈఎల్‌లో అడ్వాన్స్‌డ్ నైట్ విజన్ గ్లాసుల ఉత్పత్తి**

**కేంద్రం - రూ. 362 కోట్లు**

**చిత్తూరులోని ఇండేన్ బాట్లింగ్ ప్లాంట్ - రూ. 200 కోట్లు**

### జాతికి అంకితం:

**కొత్తవలస -కోరాపుట్ రైల్వే డబ్లింగ్ పనులు- రూ. 546 కోట్లు**

**శ్రీకాకుళం- అంగుల్ నాచురల్ గ్యాస్**

**పైప్‌లైన్ - రూ. 1730 కోట్లు.**

# కర్నూలులో త్వరలోనే హైకోర్టు బెంచ్ ఏర్పాటు

కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలులో త్వరలోనే హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కడపలో స్టీల్ ప్లాంట్, స్పేస్ సిటీని ఏర్పాటు చేస్తామన్నారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ, రాయలసీమలో గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాయలసీమకు సిమెంట్ ఫ్యాక్టరీలు వస్తున్నాయని చంద్రబాబు చెప్పారు."సరైన సమయంలో సరైన చోట సరైన వ్యక్తిగా ప్రధాని మోడీ ఓ విశిష్టమైన వ్యక్తి.. 21వ శతాబ్దపు నేత. ఎందరో ప్రధానమంత్రులతో కలిసి పని చేసినా మోదీ లాంటి వ్యక్తిని చూడలేదు. విరామం, విశ్రాంతి లేకుండా నిర్విరామంగా ప్రజాసేవలోనే ఉంటున్న అరుదైన వ్యక్తి మోడీ. ప్రధాని మోదీ తెచ్చిన సంస్కరణలు దేశానికి గేమ్ చేంజర్లుగా మారాయి. ప్రగతిశీల దేశంగా 2047 నాటికి భారత్ ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిచి సూపర్ పవర్‌గా తయారవుతుంది. 11 ఏళ్లలో 4 కోట్ల కుటుంబాలకు పక్కా ఇళ్లు, 81 కోట్ల మందికి ఉచితంగా రేషన్, 144 వందే భారత్ రైళ్లు, 55 వేల కి.మీ మేర కొత్త హైవేలు, 86 ఎయిర్ పోర్టులు, 16 ఎయిమ్స్ ఆస్పత్రులు నిర్మించిన ఘనత ప్రధాని మోడీదే. 7 ఐఐటీలు, 8 ఐఐఎంలను తీసుకువచ్చిన రికార్డు కూడా ప్రధాని మోడీదే ఇది ఆల్ టైం రికార్డు. ప్రధాని సంకల్పంతోనే 11 ఏళ్ల క్రితం 11వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్ 4వ స్థానానికి వచ్చింది. 2028 నాటికి 3వ, 2038కి 2వ ఆర్థిక శక్తిగా భారత్ ఎదుగుతుంది. ఆర్థికంగా మనం బలం ఏంటో ఈ విజయాలు చెబితే...సైనికంగా మన బలం ఏంటో ఆపరేషన్ సింధూర్ చాటింది." అని చంద్రబాబు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న 'జీఎస్టీ సూపర్ సేవింగ్స్' ఒక ప్రారంభం మాత్రమేనని, రాబోయే రోజుల్లో మరిన్ని ఆకర్షణీయమైన పథకాలు, సంస్కరణలు తీసుకురానున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. గురువారం కర్నూలు జిల్లా శివారు నన్నూరు సమీపంలో నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రపతి జస్టిస్ అబ్దుల్ నజీర్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, కేంద్ర సహాయమంత్రులు పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాసవర్మ హాజరయ్యారు.ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఏర్పడిన 'డబుల్ ఇంజిన్ సర్కార్' వల్ల రాష్ట్రానికి రెట్టింపు ప్రయోజనం చేకూరుతోందని అన్నారు. రాష్ట్రంలో తాము అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలకు, కేంద్రం తీసుకొచ్చిన సూపర్ జీఎస్టీ తోడవడంతో ప్రజలకు 'సూపర్ సేవింగ్స్' రూపంలో లబ్ధి కలుగుతోందని వివరించారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశవ్యాప్తంగా 99 శాతం వస్తువులు 5 శాతం పన్ను పరిధిలోకి వచ్చాయని, ఇది ప్రజలపై పన్నుల భారాన్ని గణనీయంగా తగ్గించిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ అంశంపై ఇప్పటికే 98 వేల కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించామని పేర్కొన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై చంద్రబాబు ప్రశంసల వర్షం కురిపించారు. "నేను ఎంతో మంది ప్రధానులతో కలిసి పనిచేశాను, కానీ మోదీ వంటి అసమానమైన నాయకుడిని ఎప్పుడూ చూడలేదు. ఎలాంటి విశ్రాంతి లేకుండా దేశ ప్రగతి కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. ఆయన మనందరి భవిష్యత్తును కాపాడే నాయకుడు. సరైన సమయంలో దేశానికి లభించిన సరైన నేత మోదీ," అని అన్నారు. పాతికేళ్లుగా ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా ప్రజా సేవలో స్థిరంగా నిలిచిన మోదీకి ఈ 21వ శతాబ్దం చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు.ప్రధాని మోదీ దార్శనికత వల్లే 2047 నాటికి ప్రపంచంలో భారత్‌ను అగ్రస్థానంలో నిలపాలనే లక్ష్యంతో దేశం ముందుకు సాగుతోందని చంద్రబాబు కొనియాడారు. ఆయన నాయకత్వంలోనే దేశ ఆర్థిక వ్యవస్థ 11వ స్థానం నుంచి నాలుగో స్థానానికి చేరిందని గుర్తు చేశారు. మాటలతో కాకుండా చేతలతో సమాధానం చెప్పే వ్యక్తి మోదీ అని, 'ఆపరేషన్ సిందూర్' ద్వారా దేశ సైనిక శక్తిని ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. రాష్ట్రంలో మెగా డీఎస్సీ, పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి, తల్లికి వందనం, దీపం-2, పెన్షన్ల పెంపు వంటి సూపర్ సిక్స్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తూ ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఈ సభకు భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చి నేతలకు మద్దతు తెలిపారు.ఎమ్మెల్యే హరీశ్ రావు ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు హరీశ్ రావు సమక్షంలో చేరారు.

# సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధిని కూటమి ప్రభుత్వం గాలికొదిలేసింది

ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు అంటూ ఆరోపించారు. నకిలీ మద్యంలో ఉన్నదంతా టీడీపీ పార్టీ నేతలే అని చెప్పుకొచ్చారు. నకిలీ మద్యం వ్యవహారంలో లోకేష్, మైలవరం ఎమ్మెల్యే, విజయవాడ ఎంపీ ఉన్నారు అంటూ వ్యాఖ్యలు చేశారు.జోగి రమేష్ ను కలిసిన ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ ఉదయం జోగి రమేష్‌ను కలిశారు. ఈ క్రమంలో ఆయనపై టీడీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించారు. అనంతరం, దేవినేని అవినాష్ మీడియాతో మాట్లాడుతూ.. 'ఏపీలో 15 నెలలుగా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధిని కూటమి ప్రభుత్వం గాలికొదిలేసింది. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వైఎస్సార్‌సీపీ నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారు. తప్పుడు కేసులతో జోగి రమేష్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు. కూటమి ప్రభుత్వ నీచ రాజకీయాలను జోగి రమేష్ ధైర్యంగా ఎదుర్కొంటున్నారు. జోగి రమేష్‌కు వైఎస్సార్‌సీపీ పూర్తి అండగా ఉంటుంది. నకిలీ మద్యం వ్యవహారంలో సీబీఐ ఎంక్వైరీ వేయాలని జోగి రమేష్ ధైర్యంగా అడిగారు. తనపై వస్తున్న ఆరోపణలను నిరూపించాలని సవాల్ చేశారు. నకిలీ మద్యంలో ఉన్నదంతా టీడీపీ నేతలే. నకిలీ మద్యం వ్యవహారంలో లోకేష్, మైలవరం ఎమ్మెల్యే, విజయవాడ ఎంపీ ఉన్నారు. జయచంద్రారెడ్డి, జనార్ధన్ రావు నెలనెలా మామూళ్లు చినబాబు, వసంత కృష్ణప్రసాద్, ఎంపీ చిన్నికి పంపించారు. టీడీపీ నేతలు దొరికిపోవడంతో వైఎ?స్సార్‌సీపీపై నీచ రాజకీయాలు చేస్తున్నారు. టీడీపీ పెట్టిన తప్పుడు కేసులను న్యాయపరంగా ఎదుర్కొంటాం.పోలీసులు కూటమి ప్రభుత్వ రెడ్ బుక్ సెక్షన్లను వైఎస్సార్‌సీపీ(%ూ=జూ%) నేతలపై పెడుతున్నారు. టీడీపీ తప్పుడు ప్రచారాలపై వైఎస్సార్‌సీపీ నేతలు ఫిర్యాదు చేయడానికి వెళ్తే పోలీస్ కమిషనర్ కలవలేదు. అదే టీడీపీ నుంచి చోటా మోటా నేతలు వెళితే సీపీ వారిని కలిశాడు. పోలీస్ కమిషనర్ ప్రజల కోసం పనిచేస్తున్నారా? టీడీపీ నేతల కోసం పనిచేస్తున్నారా?. కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పదవుల కోసం బుద్ధా వెంకన్న ఆరాటపడుతున్నాడు. వైఎస్సార్‌సీపీ నేతలపై విమర్శలు చేస్తే పదవులు వస్తాయని బుద్ధా వెంకన్న అనుకుంటున్నాడు అని టసెటైరికల్ కామెంట్స్ చేశారు. అలాంటప్పుడు ఆయన ఫొటో లేకుండా ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నా' అని అన్నారు. బుధవారం బంజారాహిల్స్ జాగృతి కార్యక్రమంలో ఈనెల 25 నుంచి ఫిబ్రవరి 13 వరకు చేపట్టనున్న జనంబాట.. పోస్టర్‌ను విడుదల చేశారు.అనంతరం కవిత విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ అనే చెట్టునీడలో ఉన్న అన్ని రోజులూ ఆ చెట్టును దుర్మార్గుల బారి నుంచి కాపాడేందుకు అన్ని ప్రయత్నాలు చేశానన్నారు. సామాజిక తెలంగాణ కోసం మాట్లాడినందుకే కుట్ర చేసి పార్టీ నుంచి పంపిచారని ఆవేదన వ్యక్తంచేశారు. ఒక పార్టీ అధ్యక్షుడిగా ఉన్న ఆయన ఫొటోతో జనం బాటపట్టడం నైతికతకాదని తెలిసి అలాంటి పని చేయడం లేదన్నారు. ఇది అగౌరవపరిచే ఉద్దేశం ఏ మాత్రమూ కాదన్నారు. తన తండ్రి లేకుండా తెలంగాణ ఉద్యమం, ప్రత్యేక రాష్ట్రం లేదన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలది డబుల్ ఇంజిన్ కాదు, బుల్లెట్ ట్రైన్ సర్కార్

వీరిద్దరి నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అత్యంత వేగంగా ముందుకు దూసుకెళుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.గురువారం కర్నూలు జిల్లా నన్నూరు వద్ద ఏర్పాటు చేసిన 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' బహిరంగ సభలో మంత్రి లోకేశ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీపై ప్రశంసల వర్షం కురిపించారు. "నమో అంటే విక్టరీ. ఆయన ఏ కార్యక్రమం చేపట్టినా విజయమే" అని అన్నారు.భారతదేశాన్ని ప్రధాని మోదీ తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతున్నారని లోకేశ్ కొనియాడారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా మోదీ 25 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్నారని గుర్తుచేశారు. మొదటి ఏడాది నుంచి ఇప్పటివరకు అదే స్ఫూర్తితో పనిచేస్తూ దేశాన్ని ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. "నమో అంటే దేశ ప్రజల నమ్మకం. ప్రజలకు ఆయనపై ఉన్న నమ్మకమే ఆయన బలం" అని పేర్కొన్నారు.ప్రధాని మోదీ అందించిన సహకారం వల్లే విశాఖపట్నం ఉక్కు పరిశ్రమను కాపాడుకోగలిగామని, విశాఖ రైల్వే జోన్‌ను ఏర్పాటు చేసుకోగలిగామని లోకేశ్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ శరవేగంగా అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జీఎస్టీ ప్రయోజనాలు, పెట్టుబడులు, పొదుపు పథకాలపై అవగాహన కల్పించేందుకు ఈ సభను ఏర్పాటు చేశారుఆంధ్రా వంటకాలకు ఘాటు ఎక్కువ అని మన పొరుగు రాష్ట్రాల వారు అంటుంటారని, చూస్తుంటే మన రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులకు కూడా ఘాటు ఎక్కువే ఉన్నట్లుందని మంత్రి నారా లోకేశ్ చమత్కరించారు. విశాఖలో గూగుల్ పెట్టుబడులను ఉద్దేశించి మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. గూగుల్ పెట్టుబడుల సెగ పొరుగువారికి ఇప్పటికే తగులుతున్నట్లు ఉందని మంత్రి లోకేశ్ ట్వీట్ చేశారు.

**ప్రధానిని కర్నూలుకు స్వాగతించడం గర్వకారణం..**

ఏపీ పర్యటనకు వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కర్నూలులో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లతో కలిసి మంత్రి నారా లోకేశ్ స్వాగతించారు. ఈ సందర్భంగా ప్రధానిని కర్నూలుకు ఆహ్వానించడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు మంత్రి ట్వీట్ చేశారు. ప్రధాని మోదీ శ్రీశైలంలో మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు చేస్తారని వెల్లడించారు. అనంతరం రాష్ట్రంలో 13 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులు, అభివృద్ధి పనులకు మోదీ శంకుస్థాపన చేస్తారని మంత్రి నారా లోకేశ్ తన ట్వీట్ లో వెల్లడించారు.

# ప్రధాని మోడీని కర్మయోగిగా చూస్తాం

ఎలాంటి ఫలితాలు ఆశించకుండా కేవలం దేశ సేవే పరమావధిగా పని చేస్తున్న ప్రధాన నరేంద్ర మోడీ ని మనం కర్మయోగిగా చూస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఇవాళ కేంద్రం ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 సంస్కరణలతో ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించి చెప్పేందుకు కర్నూలులో ఏర్పాటు చేసిన 'సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్' బహిరంగ ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. మోదీ దేశాన్ని మాత్రమే కాదని, రెండు తరాలను నడుపుతున్నారని తెలిపారు.ప్రపంచమంతా దేశం వైపు తలెత్తి చూసే విధంగా ఆత్మనిర్భర్ భారత్ తీసుకొచ్చారని కొనియాడారు. ఒక తరం కోసం ఆలోచించే నాయకుడు చంద్రబాబు అంటూ ప్రశంసించారు. కూటమి 15 ఏళ్లకు తక్కువ కాకుండా బలంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీతో పాటు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ సహా పలువురు మంత్రులు, ప్రముఖులు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల నిర్మించిన, నిర్మించబోతున్న రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏ విధమైన ఫలితాలూ ఆశించకుండా దేశం కోసం పనిచేసే ఒక కర్మయోగి అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొనియాడారు. దేశ సేవే లక్ష్యంగా ప్రధాని ముందుకు సాగుతున్నారని ఆయన ప్రశంసించారు. కర్నూలు శివారు నన్నూరు వద్ద నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ప్రధాని మోదీ కేవలం దేశాన్ని మాత్రమే కాకుండా, ఏకంగా రెండు తరాలను ముందుకు నడిపిస్తున్నారు. ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలతో దేశం తలెత్తుకునేలా చేశారు. భారత పతాకానికి ఉన్న పౌరుషంలాగే, ప్రపంచ పటంలో దేశ ప్రతిష్ఠను ఆయన నిలబెట్టారు" అని అన్నారు.కూటమి బలోపేతంపై కూడా పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. "మన కూటమి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తట్టుకుని నిలబడాలి. కనీసం 15 ఏళ్లకు తక్కువ కాకుండా బలంగా కొనసాగాలి" అని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక తరం భవిష్యత్తు కోసం ఆలోచించే గొప్ప నాయకుడని కీర్తించారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయకత్వంలో తామంతా సమష్టిగా పనిచేస్తామని, రాబోయే తరాల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి చేస్తామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

అఖండ భూమి

శుక్రవారం 17-10-2025

## రొమ్ము క్యాన్సర్,గర్భాశయ క్యాన్సర్ పై వైద్యులకు అవగాహన



**యర్రగొండపాలెం అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రొమ్ము క్యాన్సర్,గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ప్రస్తుత పద్ధతులపై వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ దేవర యదిద్యా అధ్యక్షతన వైద్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ గుంటూరు వారి సహకారంతో జరిగిన కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ యదిద్యా మాట్లాడుతూ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకొని అర్హత కలిగిన ప్రతి రోగికి డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఉచిత వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఫణీందర్ కుమార్,రేడియో ఆంకాలజిస్ట్ డాక్టర్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత క్యాన్సర్ స్క్రీనింగ్ పద్ధతులు,వ్యాధి ప్రారంభ గుర్తింపు తీసుకోవాల్సిన చికిత్స విధానాలపై వివరించారు.ఈ కార్యక్రమం ద్వారా వైద్యులు క్యాన్సర్ నివారణ,వైద్య చికిత్సలు మరింత సమర్థవంతంగా అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ చలపతి నాయక్, డాక్టర్ మనోజ్ ఖన్నా ,డాక్టర్ ముబీనా, డాక్టర్ విజయ్ కుమారి, డాక్టర్ చైతన్య సుధా పలువురు వైద్యులు పాల్గొన్నారు.

## జిసిసి సీనియర్ అసిస్టెంట్ గా వీరభద్రరావుకు పదోన్నతి

జిసిసి ఎండి కల్పన కుమారి చేతుల మీదగా అందుకున్న నియామక పత్రం

నిజాయితీకి దక్కిన గౌరవం



**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం కృష్ణదేవి పేట జిసిసి పెట్రోల్ బంక్ సూపర్డెంట్ గా పనిచేస్తున్న బండారు వీరభద్రరావు కు పదోన్నత లభించింది. ఈ మేరకు విశాఖపట్నంలో గురువారం జీసిసి ఎండి కల్పనా కుమారి ఐఏఎస్ చేతుల మీదుగా పదోన్నత పత్రాన్ని అందుకున్నారు. వీరభద్రరావు గతంలో కృష్ణ దేవి పేట జిసిసి సూపర్డెంట్ గా పనిచేసి, అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధిలో బీసీసీ సూపర్ గా బదిలీపై వెళ్లారు. ప్రస్తుతం వీరభద్రరావు కృష్ణా దేవి పేట జీసీసీ పెట్రోల్ బంక్ సూపర్నెంట్గా బాధ్యతలు స్వీకరించారు. వీరభద్రరావుకు జిసిసి సాహ ఉద్యోగులు పలువురు జీసిసి కలసీలు తదితరులు పదోన్నతి పొందిన వీరభద్ర రావుకు అభినందినలు తెలిపారు .ఈ సందర్భంగా వీరభద్ర మాట్లాడుతూ జీసిసిలో సీనియర్ అసిస్టెంట్గా పదోన్నతు లభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నీతిగా నిజాయితీగా ఉద్యోగం చేస్తే ఉద్యోగులు ఇటువంటి పదోన్నతులు పొందుతారని అన్నారు.

## 17,18 తేదీల్లో సర్పంచ్లు, కార్యదర్శులకు శిక్షణ

ఎంపీడీవో బాలమురళీకృష్ణ



**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** 17 ,18 తేదీల్లో మండల అభివృద్ధి కార్యాలయం సమావేశ మందిరంలో సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారి బాలమురళీకృష్ణ తెలిపారు. ఈ శిక్షణ రెండు రోజులు వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని కావున తప్పనిసరిగా పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు హాజరుకావాలని ఆయన తెలిపారు.

## అంబెడ్కర్ బాలికల గురుకుల పాఠశాల ఆకస్మిక తనిఖీ

మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి

దూపాడు గ్రామ సర్పంచ్ ఎనిబేర అనూష





**త్రిపురాంతకం అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** ప్రకాశం జిల్లా, త్రిపురాంతకం మండలం, దూపాడు గ్రామంలోని గురువారం రోజు డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ బాలికల గురుకుల పాఠశాలనులి లిఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి అనంతరం విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలు తెలుసుకున్నారు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు ఆదేశాల మేరకు మంత్రి కి సాదర స్వాగతం పలికిన దూపాడు గ్రామ సర్పంచ్ ఎనిబేర అనూష ఒంగోలు పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆళ్ళ నాసర్ రెడ్డి ,మండల అధ్యక్షులు మేకల వలరాజు , మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మురుగును తొలగించి డ్రైనేజీలు నిర్మించాలని తాసిల్దార్ కు వినతి పత్రం అందించిన

అంబేద్కర్ కాలని వాసులు



**త్రిపురాంతకం అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం అంబేద్కర్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడం వలన మురుగునీరు రోడ్లపైకి వచ్చి వాటి మీద దోమలు చేరి కాలనీ వాసులకు, మరీ ముఖ్యంగా చిన్నపిల్లలకు కుట్టడం వలన డెంగ్యూ టైఫాయిడ్ మలేరియా తగు రోగాలతో అంబేద్కర్ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు తాత్కాలిక చర్యలు చేపడుతున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపెడటం లేదని కాలనీవాసులు వాపోయారు మాకు శాశ్వత పరిష్కారం చూపాలని త్వరలో కలెక్టర్ ని కూడా కలవనున్నట్లు వారు తెలిపారు. అధికారులు మాట్లాడుతూ డ్రైనేజీ ల మీద ఇల్లు కట్టుకున్న వారికి నోటీసులు పంపిస్తామని ఎవరైనా అతిక్రమిస్తే వారిపై క్రిమినల్ కేసులు పడతాయని కాలనీ వాసులందరు మాకు సహకరించాలని డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో నిర్మిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. అధికారులను కలిసిన వారిలో బిజెపి ప్రకాశం జిల్లా వైస్ ప్రెసిడెంట్ కొండ్రు పిచ్చయ్య, అంబేద్కర్ కాలని బాడీ ప్రెసిడెంట్ తప్పెట్ల పెద్ద జ్ఞానయ్య, మాల మహానాడు యువ నాయకులు గొట్టిముక్కల యోహాన్, సత్తెనపల్లి ఇశ్రాయేలు, కూకట్లపల్లి పెద్ద జ్ఞానయ్య, బొందలపాటి ఎలీషా, గోదా ప్రభాకర్,తూమాటి సతీష్, గుంటి ఈవెంట్ రాజా తదితరులు పాల్గొన్నారు

## నకిలీ మద్యం కేసులో సూత్రదారులు,పాత్రదారులు వైసీపీ నేతలే

కుట్ర మొత్తం బయటపడింది.టీడీపీ సీనియర్ నాయకులు శనగా నారాయణరెడ్డి



**యర్రగొండపాలెం అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్):** నకిలీ మద్యం కేసులో సూత్రదారులు,పాత్రదారులు వైసీపీ నేతలేనని, అద్దేపల్లి జనార్ధన్ రావు పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో వైసీపీ కుట్ర మొత్తం బయటపడిందని, ఇకనైనా వైసీపీ వీధి నాటకాలు ఆపితే మంచిదని పుల్లల చెరువు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శనగా నారాయణరెడ్డి ఒక ప్రకటనలో హితవు పలికారు. రాష్ట్రంలో జరుగు తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ కుట్రలకు తెరలేపిందని మండిపడ్డారు. వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి జోగి రమేష్ తన చేత నకిలీ మద్యం తయారుచేయించాడని అద్దేపల్లి జనార్ధన్ రావు ఒప్పుకున్నాడని, దీనినిబట్టి వైసీపీ నేతలు ఎంతకు బరి తెగించారో అర్థమవుతుందన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో విచ్చలవిడిగా నకిలీ మద్యం తయారుచేసి విక్రయించారని, వేలకోట్లు దోచుకున్నారని,ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడా రని, కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్కొక్కరుగా జైళ్లకు వెళుతున్నారని తెలిపారు. దీంతో ఏమిచేయాలో అర్ధంకాని స్థితిలో కూటమి ప్రభుత్వంపై విషం చిమ్మేందుకు కుట్రలకు తెరలేపారన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, త్వరలోనే వైసీపీ భూస్థాపితం కావడం ఖాయమని పేర్కొన్నారు. విద్యను బోధించాల్సిన గురువలను కరోనా సమయంలో అక్రమ మద్యం ఉపయోగించారు. ఆ విషయం మీకు గుర్తు లేదా తెలిపారు.

# గ్రామపంచాయతీ కార్మికుల పేర్లను ఆన్లైన్లో నమోదు చేయాలి

గ్రామపంచాయతీ కార్మిక సంఘం రాష్ట్ర ఐదవ మహాసభల విజయవంతం కోసం అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి....

సిఐటియు జిల్లా నాయకులు బిక్షపతి పిలుపు....



**మోట కొండూరు అక్టోబర్ 16. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల పేర్లను ప్రభుత్వం ఆన్లైన్లో నమోదు చేసి, కార్మికులందరికీ సమాన వేతనాలు అందించాలని సిఐటియు జిల్లా నాయకులు కొల్లూరు ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) మండల కమిటీ సమావేశం క్యాసగళ్ల రవి అధ్యక్షతన జరుగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అక్టోబర్ 24, 25 తేదీలలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఐదవ రాష్ట్ర మహాసభల విజయవంతం కోసం అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. మూడు సంవత్సరాల కాల వ్యవధిలో చేసిన కార్మిక వర్గ పోరాటాలపై ఈ మహాసభలో కులంకుశంగా చర్చించి, భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు ఈ మహాసభలు వేదికగా నిలుస్తాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్మికులు 2600 మందికి పైకి చిలుకు పనిచేస్తున్నారని చెప్పారు. 1800 మంది పేర్లు మాత్రమే ఆన్లైన్లో నమోదు అయి ఉన్నాయని, మిగతా 800 మంది కార్మికుల పేర్లను వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కార్మికులు ఇస్తున్న 9500 రూపాయల కనీస వేతనాన్ని కార్మికులందరికీ సమానంగా వర్తింపజేయాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26వేల రూపాయలు నిర్ణయించి, అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించి, పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. జీవో నెంబర్ 51ని సవరించి, గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెల క్రమం తప్పకుండా వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాల నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ సమావేశంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) మండల అధ్యక్షులు గోసంగి పరమేశ్వర్, నాయకులు బుగ్గ శ్రీశైలం, వేముల విట్టల్, వంగపల్లి బాబు, బొట్ల మైసయ్య, భువనగిరి వెంకటయ్య, బోట్ల అరుణ, బిక్షపతి, ఎల్లయ్య, ఉపేంద్ర, ఎల్లమ్మ, చంద్రమ్మ, మనేమ్మ, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు....

# 2025వ సంవత్సరంలో దీపావళి పండుగ రాబోతుంది..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** దీపావళి స్త్రీ శక్తి వేడుక.. కొన్ని ప్రాంతాల్లో లక్ష్మితో పాటు కాళికను ఎందుకు పూజిస్తారో తెలుసా. అయితే ఈ సంవత్సరం తిథులలో వచ్చే మార్పుల కారణంగా దీపావళి పండుగపై కాస్త గందరగోళం ఏర్పడింది. 2025వ సంవత్సరంలో దీపావళి పండుగపై చాలా మందికి సదేహం ఉంది. ఈ సారి దీపావళి అక్టోబర్ 20 సోమవారం జరుపుకోవాలా? లేక అక్టోబర్ 21 మంగళ వారం జరుపుకోవాలా? అనే డౌట్ ఉంది. కాగా, దీని గురించి పండితులు ఏం చెప్తున్నారో ఇప్పుడు మంన తెలుసుకుందాం. 2025: దీపావళి రోజున తులసిని ఇలా పూజించండి.. జీవితంలో సిరి సంపదలకు లోటే ఉండదు. జ్యోతిష్య శాస్త్రం ప్రకారం ప్రతి సంవత్సరం దీపావళి పండుగను ఆశ్వయుజ బహుళ పక్షంలో వచ్చే అమావాస్య తిథి రోజున జరుపుకుంటున్నారు. ఏ రోజు అయితే అమావాస్య అవుతుందో , అమావాస్య రాత్రి రోజునే ఈ పండుగను , ముఖ్యంగా లక్ష్మీదేవి పూజను జరుపుకుంటారు. దీపావళి స్త్రీ శక్తి వేడుక.. కొన్ని ప్రాంతాల్లో లక్ష్మితో పాటు కాళికను ఎందుకు పూజిస్తారో తెలుసా. 2025 సంవత్సరంలో అమావాస్య తిథి అనేది అక్టోబర్ 20 సోమవారం సాయంత్రం 3.44 నిమిషాలకు ప్రారంభమై, అక్టోబర్ 21 మంగళవారం సాయంత్రం 5.54 గంటలకు పూర్తి అవుతుంది. దీంతో పండగపై అందరికీ సందేహం నెలకొంది.

**2025:** దీపావళి రోజున పాత ప్రమిదల్లో దీపాలు వెలిగించడం శుభమా? అశుభమా? నియమాలు తెలుసుకోండి. అయితే ఈ సారి పండగను ఏ రోజున జరుపుకోవాలి? పండితులు ఏం చెబుతున్నారో ఇప్పుడు చూద్దాం. దీపావళి అంటే రాత్రి సమయంలో జరుపుకునే పండుగ, ముఖ్యంగా ఈ సమయంలో లక్ష్మీ పూజను సాయంత్రం సూర్యస్తమయం తర్వాత ప్రదోష కాలంలో నిర్వహిస్తారు. అయితే ఈ సారి అమావాస్య తిథి అనేది అక్టోబర్ 20 న ప్రారంభమం అవుతుంది, ఆ రోజే ప్రదోష కాలం నిశిత కాలంలో కలుస్తుంది కాబట్టి, శాస్త్రాల ప్రకారం సోమవారం రోజునే దీపావళి పండుగను జరుపుకోవాలంట.

**2025:** దీపావళి రోజున తులసిని ఇలా పూజించండి.. జీవితంలో సిరి సంపదలకు లోటే ఉండదు.

## ఆప్తల్మక్ కు పదవీ విరమణ సన్మానం...

కామారెడ్డి రక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ఆధ్వర్యంలో



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లాలో కేంద్రంలో జిల్లా ఆప్తాల్మక్ అధికారిగా 39 సంవత్సరాలు సేవలు అందించి, పదవీ విరమణ పొందిన సనేబోయిన లింబాద్రి ని ఈ రోజు కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ల సంయుక్త ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 39 సంవత్సరాలుగా ప్రభుత్వ అధికారిగా ఎంతో మంది పేదలకు కంటికి సంబంధించిన చికిత్సలను సమర్థవంతంగా నిర్వహించడమే కాకుండా, లయన్స్ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో తక్కువ ఫీజుతో పేదవారికి కంటి పరీక్షలు, ఆపరేషన్లను నిర్వహించి ఆదర్శంగా సనబోయిన లింబాద్రి నిలవడం జరిగిందని,భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలను పేద ప్రజల కోసం నిర్వహించాలని,వీరి సహకారంతో భవిష్యత్తులో కంటి పరీక్షల శిబిరాలను,ఉచిత ఆపరేషన్లను నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు పర్వ వెంకటరమణ లు పాల్గొనడం జరిగింది.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో మరో ఎదురు దెబ్బ..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీం కోర్టు గట్టి దెబ్బ ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన లిలిస్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ ఎల్ పి) ను సుప్రీం కోర్టు తిరస్కరించింది. దీంతో, రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతం రిజర్వేషన్ పరిమితిని దాటకూడదనే హైకోర్టు ఆదేశాలు అమలులోకి వచ్చాయి. సుప్రీం కోర్టు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా ప్రశ్నించింది. "50 శాతం రిజర్వేషన్ పరిమితి ఉన్నప్పుడు కొత్త సర్వేలు చేసి ప్రయోజనం ఏమిటి? చట్టం చేయకుండా జీవో ఎలా జారీ చేయగలరు?" అని జడ్జీలు వ్యాఖ్యానించారు. దీంతో పాత రిజర్వేషన్ విధానాన్నే కొనసాగిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించింది. ఈ తీర్పుతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై

## జూబ్లీహిల్స్ విజయం గోపీనాథ్కు అంకితం చేయాలి

పార్టీ శ్రేణులకు దశా దిశా నిర్దేశం చేసిన బూడిద....



**ఆలేరు అక్టోబర్ 16. (అఖండభూమి న్యూస్):** జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికలో కీర్తిశేషులు మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను భారీ మెజార్టీతో గెలిపించి, గోపీనాథ్కు విజయాన్ని అంకితం చేయాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం నాడు జూబ్లీహిల్స్ నియోజకవర్గం బోరబండ డివిజన్లో 335 బూత్ స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేక, ప్రజల ముందు దోషిగా నిలబడిందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను కోరారు. సునీత విజయం కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## మేడారం జాతర పనుల రికార్డులు అప్పగించండి..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** సొంత పార్టీ లోనే మంత్రి కొండా సురేఖకు షాకుల మీద షాకులు తగులుతున్నాయి%ొ%తన ఓఎస్డీ తొలగింపు,అతనిని అరెస్ట్ చేయడానికి టాస్క్ ఫోర్స్ పోలీసులు హైదరాబాద్ లోని సురేఖ నివాసానికి మఫ్టీ లో వెళ్లడం..సురేఖ కూతురు సుస్మిత వారిని అడ్డుకోవడం,సీఎం రేవంత్ రెడ్డి తో సహా పలువురి పై కొండా సుస్మిత ఆరోపణలు చేయడం,రాత్రంతా హై డ్రామా నెలకొనడం ఇలా ఉంటే సర్కార్ మంత్రి కొండా సురేఖకు మరో షాక్ ఇచ్చినట్లు తెలుస్తోంది%ొ% మేడారం మహాజాతర అభివృద్ధి పనుల టెండర్ల వివాదం నేపథ్యంలో వాటికి సంబంధించిన ఫైల్స్ ఆర్ అండ్ బి కి అప్పగించాలని సర్కార్ దేవాదాయశాఖ అధికారులను తాజాగా ఆదేశించినట్లు తెలుస్తుంది%ొ%ఆర్ అండ్ బీ కి మేడారం జాతర పనులు.. రికార్డులు అప్పగించాలని మంత్రి కొండా సురేఖకి చెందిన దేవాదాయశాఖకు ఇప్పటికే ఆదేశాలు వెళ్లినట్లు తెలుస్తుంది మేడారం జాతర పనులను రోడ్లు-భవనాల శాఖకు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది..ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశాలు సైతం జారీ చేసినట్లు సమాచారం%ొ%. ఇది ఇలా ఉండగా వివిధ వివాదాల నేపథ్యంలో మంత్రి కొండా సురేఖ మీడియా ముందుకు రానున్నారు

## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్నజగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడుతో కలిసి నరేంద్ర మోడీ పర్యటన ఏర్పాట్లు పరిశీలన

దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ తో తంటికొండ దేవస్థానం పురం నిర్మాణం పై చర్చించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడ, కర్నూలు అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. ముందుగా ఆయనకు ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ ప్రధాన ద్వారం వద్ద స్వాగతం పలికి స్వామి వారి అమ్మవారి దర్శనం చేయించారు. అనంతరం స్వామివారి ప్రసాదాలు అందించారు. శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడు తో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లను జ్యోతుల నెహ్రూ పరిశీలించారు. ప్రధాని నరేంద్రమోదీ పర్యటన సందర్భంగా శ్రీశైలం మల్లన్న సన్నిధిలో దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్ తో తంటికొండ దేవస్థానం పునర్నిర్మాణం గురించి చర్చిస్తున్న టీటీడీ బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ అనంతరం నరేంద్ర మోదీ సభలో పాల్గొనేందుకు కర్నూలు బయలుదేరి వెళ్లారు.

## బిసి బంద్ కు సగర సంఘం మద్దతు..

42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా ఎన్నికలకు పోతే సహించేది లేదు...

సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ సగర..



**శేరిలింగంపల్లి అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18 వ తేదీన తెలంగాణ బిసి జేఏసీ ఇచ్చిన బంద్ కు తమ సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ స్పష్టం చేసింది. గురువారం గచ్చిబౌలి లోని సగర సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర నాయకులు మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న ఈ బంద్ ద్వారా బిసి ల చైతన్యం ప్రదర్శించాలని పిలునిచ్చారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే సహించేది లేదని అన్నారు. రాజ్యాంగ సవరణ చేసి చట్ట పరంగా నే రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ, విద్య, ఉద్యోగాలలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సగరులు బంద్ లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సగర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, చిలుక శ్రీనివాస్ సగర, దిండి శేఖర్ సగర, సంయుక్త కార్యదర్శి సంగిశెట్టి గంగాధర్ సగర, కార్యనిర్వాక కార్యదర్శి బంగారి ఆంజనేయులు సగర, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మోడల రవి సగర, సగర సంఘం నాయకులు కేపీ వెంకటేష్ సగర, ఖాజా సగర, రాజు సగర, కృష్ణ సగర తదితరులు పాల్గొన్నారు.

## బూత్ కమిటీ సమావేశం విజయవంతం...



**రంగారెడ్డి అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బై ఎలక్షన్ సందర్భంగా రెహ్మాత్ నగర్ లో గురువారం నిర్వహించిన బూత్ సింగ్ కమిటీ మీటింగ్ కు తెలంగాణ రాష్ట్ర యం బీ సీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ యం యల్ ఏ అభ్యర్థి నవీన్ యాదవ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, ఏ సి సి సెక్రెటరీ విశ్వనాథన్ ఇతర ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, డివిజన్ అధ్యక్షులు, బూత్ కమిటీ మెంబర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండ దంపతుల వైఖరి ఏమిటి ?....



**హైదరాబాద్ అక్టోబర్ 16. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొండా దంపతుల నుండి పెద్ద సంక్షోభం ఎదుర్కోనుందా అనేది ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న చర్చాంశనీయం. మంత్రి కొండ సురేఖ వ్యవహారం ముదిరి పాకాన పడింది. సుమంత్ అనే ఆమె ఓఎస్డి చేసిన నిర్వాహకాల కారణంగా ఆయనను ప్రభుత్వం పదవి నుండి తప్పించింది. అదే సమయంలో సుమంత్ ఓ సిమెంటు పరిశ్రమ యాజమానిని తుపాకు పెట్టి పాయింట్ బ్లాకులో బెదిరించాలంటూ పోలీసులకు ఫిర్యాదు రావడంతో ఆయనను అదుపులోకి తీసుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. కానీ సుమంతును స్వయంగా కొండ సురేఖ రక్షించి, తనతో పాటు తీసుకెళ్లారు. కొండ సురేఖ కుమార్తె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు పలువురు తన తల్లిపై కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఆరోపణలు దాకా వచ్చాక ఈ వివాదం ఇంతటితో తగ్గే అవకాశం లేదనేది రాజకీయ పరిశీల కుల అభిప్రాయం. బలవంత వసూళ్లకు పాల్పడిన కొండ సురేఖ ఓ ఎస్ డి సుమంత్. సుమంతు కొండ సురేఖ ప్రైవేట్ ఓఎల్పీగా విధులు నిర్వహిస్తున్నారు. కొండ సురేఖ నిర్వహిస్తున్న దేవాదాయ, అటవీ శాఖలతో సంబంధం ఉన్న వ్యాపార, పారిశ్రామిక వర్గాల నుండి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆయనపై ఆరోపణలు వస్తున్నాయి. ఈ వసూళ్లకు, బెదిరింపులను స్వయంగా సుమంత్ చేస్తున్నారు. డెక్కన్ సిమెంట్స్ అనే సిమెంట్ పరిశ్రమ యాజమాన్యాన్ని తుపాకీతో బెదిరించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. మేడారం పనుల కాంట్రాక్టర్లను సైతం బెదిరించినట్లు ఆయనపై ఫిర్యాదులు వచ్చాయి. ప్రభుత్వ పెద్దల్లో ఒక్కసారిగా ఆగ్రహం వచ్చింది, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్పించుకుని సురేఖ ఓఎస్డి సుమంతులు తీసేయమని ఆదేశించారు. ఆయనను అదుపులోకి తీసుకోవాలని ఆదేశాలు రావడంతో పోలీసులు ప్రయత్నించారు. మంత్రికి తెలియకుండా ఓ ఎస్ డి సుమంత్ వసూళ్లకు పాల్పడుతున్నారా అనే అనుమానాలు ఒక్కసారిగా గుప్పుమన్నాయి. సుమంత్ ను అదుపులోకి తీసుకొని వచ్చిన పోలీసులకు మంత్రి కొండ సురేఖ షాక్ ఇచ్చారు. ఆయనకు తన ఇంట్లోనే రక్షణ ఇచ్చారు అన్న విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి వచ్చినప్పుడు సురేఖ కుమార్తె పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. విపక్ష పార్టీ నేతల్లా తన తల్లి, తండ్రిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ముఖ్య నేతలు కుట్రలు చేస్తున్నారని ఈ సందర్భంగా సురేఖ కుమార్తె ఆరోపించారు. బీసీలను పైన తమను వేధిస్తున్నారని విమర్శించారు. అదే సమయంలో ఓఎస్డిని తీసుకొని కొండ సురేఖ వేరే కారులో వెళ్లిపోయారు. దీంతో పోలీసులు అదుపులోకి తీసుకోలేకపోయారు. పోయేది తో అన్ని పనులు చేయించింది కొండా దంపతులేనని బలంగా ఈ సంఘటన నిరూపితం చేసిందని అన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి తమపై కుట్రలు చేస్తున్నారని ఓ మంత్రి ఆరోపించడం చిన్న విషయం కాదు, ఓ మంత్రిపై సీఎం విశ్వాసం కోల్పోయిన, ఆ మంత్రి సీఎం పై నమ్మకం కోల్పోయిన మంత్రివర్గంలో ఉండలేరు. ఇప్పుడు అదే జరిగే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కొండ సురేఖను మంత్రివర్గం నుండి తప్పించడం లేదా, ఆమెనే రాజీనామా చేయడం ఖాయంగా కనిపిస్తోంది. తమను అరెస్టు చేస్తారని కొండ సురేఖ, మురళి కూడా ఆందోళన చెందుతున్నారు. ఇదే విషయాన్ని ఆయన కుమార్తె బహిరంగంగా ప్రకటించారు. అలాంటి పరిస్థితి వస్తే బయటకు తెలియనిది ఏదో పెద్ద ఘటనే జరిగింది అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు....

# దొంగిలించబడిన పోగొట్టుకున్న 1061 విలువైన మొబైల్ ఫోన్‌లను సైబరాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు

**రంగారెడ్డి అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** 45 రోజులలో 3,20 కోట్లు..మొబైల్ ఫోన్లు సంబంధిత యజమానులకు అందజేయబడ్డాయని సైబరాబాద్ పోలీసులు తెలిపారు,డిసిపి క్రైమ్స్ ఎ. ముత్యం రెడ్డి మొబైల్ రికవరీలో సైబరాబాద్ పోలీసుల ప్రయత్నాలను అభినందించారు. డిసిపి క్రైమ్స్ నాయకత్వంలో గణనీయమైన పురోగతిలోముత్యం రెడ్డి, సైబరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ లోని ఐదు జోన్‌లు 9వ దశ రికవరీ ఆపరేషన్‌లలో భాగంగా 1061 దొంగిలించబడిన. పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌లను విజయవంతంగా రికవరీ చేశారు.గత 45 రోజులలో, మొత్తం 1061 మొబైల్ ఫోన్‌లు సుమారు రూ.. 3.20 కోట్ల విలువైనవి రికవరీ చేయబడ్డాయన్నారు.సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ గురువారం సైబరాబాద్ పోలీస్ కమీషనర్ ఆఫీస్ లాన్‌లో జరిగిన కార్యక్రమంలో పరికరాలను అధికారికంగా వాటి యజమానులకు అందజేశారు. ఈ సందర్భంగా డీసీపీ క్రైమ్స్ ఎ. ముత్యం రెడ్డి మాట్లాడుతూమండలాల వారీగా రికవరీ వివరాలు ఇలా ఉన్నాయి: మాదాపూర్ సీసీఎస్ 240, బాలానగర్ సీసీఎస్ %-% 188, మేడ్చల్ సీసీఎస్ %-% 195, రాజేంద్రనగర్ సీసీఎస్ %-% 233, శంషాబాద్ సీసీఎస్ %- 205. పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్‌లను వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో లేదా సెయిర్ పోర్టల్ ద్వారా రిపోర్ట్ చేయడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. మొబైల్ ఫోన్‌లు తరచుగా సున్నితమైన వ్యక్తిగత డేటా. సెంటిమెంట్ విలువను కలిగి ఉంటాయని, సకాలంలో కోలుకోవడం చాలా కీలకమని అతను పేర్కొన్నాడు. సెయిర్ పోర్టల్ దుర్వినియోగాన్ని నివారించడంలో





త్వరిత పునరుద్ధరణకు భరోసా ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తుంది.అన్ని రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలలో దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్న సెయిర్ పోర్టల్‌ను పౌరులు పూర్తిగా ఉపయోగించుకోవాలని డీసీపీ ముత్యంరెడ్డి కోరారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లేదా తెలియని లింక్‌లపై క్లిక్ చేయవద్దని ఆయన ప్రజలకు సూచించారు. సైబర్ క్రైమ్-సంబంధిత సమస్యల కోసం, అతను జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌ని 1930లో సంప్రదించాలని లేదా **cybercrime.gov.in** లో ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయాలని సిఫార్సు చేశాడు. క్రైమ్స్ ఎడిసిపి కె. రామ్ కుమార్ మాట్లాడుతూ మన రోజువారీ జీవితంలో మొబైల్ ఫోన్‌లు చాలా ముఖ్యమైనవని వ్యక్తిగత, వ్యాపార. ఆర్థిక సమాచారాన్ని కలిగి ఉంటాయి. ఫోన్ దొంగతనాలు పెరుగుతున్నందున, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి. మీ ఫోన్ పోగొట్టుకున్నా లేదా దొంగిలించబడినా, వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో లేదా ఆన్‌లైన్‌లో సెయిర్ పోర్టల్ ద్వారా రిపోర్ట్ చేయండి. సెయిర్ సిస్టమ్ మీ ఫోన్‌ని దాని ఐ ఎం ఐ నంబర్‌ని ఉపయోగించి బ్లాక్ చేయగలదు,ఎవరూ దానిని దుర్వినియోగం చేయలేరని. మీ ఫోన్ కనుగొనబడినప్పుడు, దాన్ని అన్‌బ్లాక్ చేసి మళ్లీ ఉపయోగించవచ్చున్నారు. 2023 నుండి, సీసీఎస్ స్ సైబరాబాద్ ఐటీ సెల్ క్యాట్ సహాయంతో సెయిర్ పోర్టల్ ద్వారా 1,061 సహా 13,423 ఫోన్‌లను సైబరాబాద్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దేశంలోనే మొబైల్ రికవరీల్లో తెలంగాణ పోలీసులు ముందున్నారు. దొంగిలించబడిన ఫోన్‌లను తిరిగి పొందడంలో పోలీసులకు సహాయం చేయడానికి ప్రజల మద్దతు చాలా ముఖ్యం. రికవరీ చేయబడిన ఫోన్‌ల యొక్క అనేక మంది లబ్ధిదారులు తమ కృతజ్ఞతలు తెలియచేశారు

# జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో భారీగా నగదు స్వాధీనం.




పట్టుబడిన నగదు ఎవరిదో....

**హైదరాబాద్ అక్టోబర్ 16. (అఖండభూమి న్యూస్):**

హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నికల నేపథ్యంలో పోలీసులు పటిష్టమైన తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో స్టాటిక్ సర్వే లైన్స్ టీం (ఎస్ ఎస్ టి, 11 బి) పెద్ద ఎత్తున తనిఖీలు నిర్వహించింది. మైత్రివనం ఎక్స్ రోడ్స్, సారథి స్టూడియో సమీపంలో జరిగిన వాహనాల తనిఖీ సమయంలో టీఎస్ 09ఎఫ్ఎఫ్ 6111 నంబర్ గల కారులో తనిఖీలు చేపట్టగా భారీగా అందులో నగదు దొరికింది. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తిని విశాఖపట్నం సీతమ్మధారకు చెందిన జైశ్రీరామ్ తలాతీయగా పోలీసులు గుర్తించారు. ప్రారంభ సమాచారం ప్రకారం జైశ్రీరామ్ తలాసియా ఈ నగదును తన కారులో యూసుఫ్ గూడా వైపు తీసుకెళ్తున్న సమయంలో తనిఖీలు జరిపిన ఎస్ ఎస్ టి బృందం ఆయనను నిలిపివేసింది. ఎన్నికల సంఘం అమలు చేస్తున్న కఠిన ఆచరణ మార్గదర్శకాల ప్రకారం, ఏవైనా నిబంధనలకు విరుద్ధంగా పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లడం, కోడు ఉల్లంఘన కిందికి వస్తుందని అధికారులు స్పష్టం చేశారు. ఎస్ ఎస్ టి బృందం తక్షణమే నగదును స్వాధీనం చేసుకుని మధురానగర్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ కు అప్పగించింది. ప్రస్తుతం పోలీసులు నగదు మూలం, దాని ప్రయోజనం, ఎవరికి ఇవ్వబోతున్నారని కోణంలో విచారణ ప్రారంభించారు. ఎన్నికల సందర్భంగా ఓటర్లకు నగదు పంపిణీ ద్వారా ప్రలోభాలకు గురి చేస్తే అది ఎన్నికల నియమావళి ఉల్లంగనే అవుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో నగదుకు రాజకీయ సంబంధాలు ఉన్నాయా, వ్యాపార సంబంధాలు ఉన్నాయా అనే విషయాలను ఖరారు చేసేందుకు అధికారులు దర్యాప్తును వేగవంతం చేశారు. ఘటనకు సంబంధించి పూర్తి నివేదికను రాష్ట్ర ఎన్నికల అధికారులకు ఎస్ ఎస్ టి బృందం సమర్పించనుంది. ప్రజలు కూడా ఎన్నికల సమయంలో అనుమాస్పదంగా కనిపించే నగదు, రవాణా, వస్తువుల పంపిణీ వంటి ఘటనలకు సంబంధిత అధికారులకు తెలియజేయాలని అధికారులు సూచించారు....

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాముహిక నిరసన దీక్ష, వంటావార్పు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి....

సిపిఎం పట్టణ కార్యదర్శి కృష్ణ పిలుపు...




**భువనగిరి అక్టోబర్ 16. (అఖండభూమి న్యూస్):** అక్టోబర్ 17న యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ట్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులకు మద్దతుగా నిర్వహిస్తున్న సామూహిక నిరసన దీక్ష, వంటావార్పు కార్యక్రమానికి ట్రిబుల్ ఆర్ లో భూములు కోల్పోతున్న రైతులతోపాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి మాయా కృష్ణ పిలుపునిచ్చారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ట్రిబుల్ ఆర్ నిర్మించతలపెట్టిన అలైన్మెంట్ను అశాస్త్రీయంగా రూపొందించారని ఆరోపించారు. వెంటనే అలైన్మెంట్ మార్చాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 17న ఉదయం 10 గంటలకు కలెక్టర్ కార్యాలయం ముందు, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భువన నిర్వాసితులతో పాటు నిరసన దీక్ష చేపట్టి, వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. భూ నిర్వాసితులతో పాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యల హాజరై విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలోని తుర్కపల్లి, యాదగిరిగుట్ట, భువనగిరి మండలం, భువనగిరి మున్సిపాలిటీ, వలిగొండ, చౌటుప్పల్ మండలం, చౌటుప్పల్ మున్సిపాలిటీ, సంస్థాన్ నారాయణపురం మండలాల మీదుగా ట్రిబుల్ ఆర్ నిర్మించనున్నారని తెలిపారు. ట్రిబుల్ ఆర్ తోపాటు రైల్వే లైన్ ప్రతిపాదన కూడా ఉన్నదని చెప్పారు. హైదరాబాద్కు ఆనుకొని ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లా లో భూమి ధర ఒక ఎకరానికి కోట్ల రూపాయలలో విలువ చేసేదిగా ఉన్నదని గుర్తు చేశారు. ఇంతటి విలువ గల భూములను నామమాత్రంగా లక్షలలో నష్టపరిహారం చెల్లించి, రైతులను శాశ్వతంగా భూమి నుండి దూరం చేసే ప్రయత్నాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నాయని ఆరోపించారు. భూమ్మీద ఆధారపడ్డ ఇతర వ్యవసాయ కూలీలు, కార్మికులు, వృత్తిదారుల జీవనోపాధి దెబ్బతినే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రతిపాదన వలన భువనగిరి, చౌటుప్పల్ మున్సిపాలిటీలు మొక్కలు కానున్నాయని జోశ్యం చెప్పారు. ఇప్పటికే ఈ ప్రాంతం హైదరాబాద్, విజయవాడ. హైదరాబాద్, వరంగల్ జాతీయ రహదారిల పేట రైతులు భూములు కోల్పోయారని గుర్తు చేశారు. బస్వాపురం రిజర్వాయర్, కాళేశ్వరం ఛానల్ కెనాల్, హై టెన్షన్ విద్యుత్ స్తంభాలు, వై టి డి ఏ పేరిట భూములు కోల్పోయి ఇప్పటికీ పది పదిహేడు సంవత్సరాలు దాటిన, భూములు, నివాసాలు కోల్పోయిన బాధితులకు వాయిదాల రూపంలో డబ్బులు చెల్లిస్తున్నారని తెలిపారు. పరిశ్రమలు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల భూముల జోలికి వెళ్లకుండా పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన రైతుల భూములను బలవంతంగా లాక్కునేందుకు ప్రభుత్వ పెద్దలు సిద్ధం అయ్యారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికలకు ముందు నిర్వాహ శితులకు మద్దతుగా తమ పార్టీ అధికారంలోకి వస్తే అలైన్మెంట్ మారుస్తామని ఇచ్చిన హామీని, అధికారం చేపట్టి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్న ముఖ్యమంత్రిని ఒప్పించలేని ఆలేరు, భువనగిరి, మునుగోడు ఎమ్మెల్యేలు తమ పదవులకు రాజీనామా చేసి, భూ నిర్వాహ స్థితుల పక్షాన పోరాడి, తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఎవరి ప్రయోజనాల కోసం ఆమోదించిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఓ ఆర్ ఆర్ నుండి 40 కిలోమీటర్ల దూరంలో ట్రిబుల్ ఆర్ నిర్మాణం చేస్తామని చెప్పి ఉత్తర భాగంలో మాత్రం 28 కిలోమీటర్ల దూరంకి ఎందుకు పరిమితం అయ్యారో చెప్పాలని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు ట్రిబుల్ ఆర్ బాధితులను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. పాత అలైన్మెంట్ ప్రకారం నలభై కిలోమీటర్ల దూరంలో రూపొందించిన దానిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోతున్న రైతులకు ప్రస్తుత బహిరంగ మార్కెట్ రేటు ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని కోరారు. భూములు కోల్పోతున్న నిర్వాహ స్థితుల పక్షాన సిపిఎం పార్టీ నిరంతరం పోరాటాలు చేస్తుందని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తలపెట్టిన సామూహిక నిరసన దీక్ష, వంట వార్పు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వనం రాజు, నాయకులు బర్ల వెంకటేష్, వల్దాస్ అంజన్న, తదితరులు పాల్గొన్నారు....

# ఉదయం కాలినడకలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ప్రభుత్వ విప్.....





**ఆత్మకూరు ఎం అక్టోబర్ 16. (అఖండభూమి న్యూస్):** ఉదయం కాలినడకలో భాగంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మకూర్ యం మండలంలోని పల్లెర్ల గ్రామంలో ప్రతి కాలనీ కలియ తిరుగుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతి,పలు సమస్యలను లబ్ధిదారుల నుండి తెలుసుకొని, లబ్ధిదారుల సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలోని ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరును అందించేందుకు వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని హామీ ఇచ్చారు. లబ్ధిదారులు త్వరితగతిన తమ ఇండ్ల నిర్మాణం చేసుకొని, సొంతింటి కల నెరవేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# ఈ నెల 18న బీసీ సంఘాల బందుకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు




**బెల్లంపల్లి అక్టోబర్ 16(అఖండ భూమి న్యూస్ ):** మంచిర్యాల జిల్లా ఈనెల 18వ బీసీ సంఘాల ఐక్యవేదిక జేఏసీ తలపెట్టిన బందుకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని తెలుగుదేశం పార్టీ దాని అనుబంధ కార్మిక సంఘం టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి టి మణిరాం సింగ్ స్పష్టం చేశారు. బెల్లంపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలుగుదేశం ప్రధాన లక్ష్యం బడుగు బలహీనవర్గాల సంక్షే మేనని తెలియజేసినారు.టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఎల్లప్పుడూ బడుగు బలహీన వెనుకబడిన వర్గాలను చైతన్యపరుస్తూ రాజ్యాధికారం కల్పించే దిశగా కృషి చేస్తూనే ఉంటారని పాలక ప్రభుత్వానికి నిజంగా బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే స్థానిక ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లను కల్పించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని బీసీలను అడ్డుపెట్టుకొని రాజకీయ లబ్ధి పొందాలని చూస్తే ప్రజలు క్షమించరని అలాగే బీసీలు దేశానికి వెన్నుముక లాంటి వారిని తెలుగుదేశం పార్టీ బీసీలకు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అవకాశాలు కల్పించింది మొట్టమొదటిసారిగా 33% బీసీలకు రిజర్వేషన్ కల్పించింది తెలుగుదేశం పార్టీ ఏ తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ల సాధించుకునే అంతవరకు బీసీ సంఘాల నాయకులు ఐక్యంగా సకలజనుల సమ్మె చేసి తెలంగాణ సాధించుకున్నాము అలాగే బీసీ రిజర్వేషన్లను కూడా సాధించుకునే అంతవరకు పోరాటం చేద్దామని తెలిపారు.ఈ సమావేశంలో పాల్గొన్న పార్టీ యూనియన్ నాయకులు టి.మణిరామ్ సింగ్ పట్టణ అధ్యక్షులు ఎస్సీఎల్ యు ప్రధాన కార్యదర్శి గద్దల నారాయణ ఎస్ సి ఎల్ యు ఉపాధ్యక్షులు గొల్లుమల్లయ్య పట్టణ ఉపాధ్యక్షులు ఓ.జీవరత్నం పట్టణ ప్రధాన కార్యదర్శి చింత రమేష్,ఆర్.గంగాధర్ గౌడ్,ఎస్.ఎస్ పాండే ఎస్కె.అస్గర్ పాషా ఎండి.హాసన్ గైని తిరుపతి ఎం.రాజయ్య భూపాల శంకర్ బొల్లు సత్యనారాయణ,మాదాసి గోపాల్ తదితరులు పాల్గొన్నారు...

# జూబ్లీహిల్స్ ఎన్నికల డివిజన్ ల ఇంచార్జిగా కల్లూరి నియామకం



**ఆలేరు అక్టోబర్ 16. (అఖండభూమి న్యూస్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నియోజకవర్గ పరిధిలోని బోరబండ డివిజన్లోని 344, 354 వార్డుల ఎన్నికల కార్యక్రమాలను సమన్వయం చేయడానికి బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కేటీఆర్ యాదాద్రి భువనగిరి జిల్లా, తుర్కపల్లి మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డిని ఇంచార్జిగా నియమించారు. ఈ సందర్భంగా రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ బోరబండ ప్రాంతంలో పార్టీని బలోపేతం చేస్తూ, కార్యకర్తలను సమన్వయం చేసి, ప్రజా సమస్యల పరిష్కారం, ఎన్నికల ప్రచారాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. తన పై నమ్మకంతో తనకు బాధ్యతలు అప్పగించిన కేటీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు....

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన తాజా మాజీ సర్పంచ్....





**ఆత్మకూరు ఎం అక్టోబర్ 16. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలోని కామునిగూడెం చెందిన లోడి బాలమ్మ అనారోగ్యంతో బుధవారం రాత్రి మరణించిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆత్మకూర్ ఎం తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ గురువారం ఉదయం బాలమ్మ నివాసానికి వెళ్లి, పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సేవా దృక్పథాన్ని ఆదర్శంగా తీసుకొని ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, సింగిల్ విండో తాజా మాజీ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోతగాని మల్లేశం, సింగిల్ విండో డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, నాయకులు ఎద్దు వెంకన్న, కొండపల్లి ముత్యాలు, రంగ స్వామి, లోడి పెంటయ్య, మధు, దొంతరబోయిన భాస్కర్, కోరే మల్లేష్, ఉగ్గే నరేష్, దిగోజు శ్రీనివాస్ చారి, వీరనర్సు వెంకన్న, కట్టెకోల రాము, సారగండ్ల నరేష్, బీసు నరేష్, లోడీ భాస్కర్, మహేష్, మాద రవి, బీసు నరహరి, లోడీ కనకయ్య, బిక్షపతి, బిసు రమేష్, తదితరులు పాల్గొన్నారు....

# ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

అక్టోబర్ 25న జరిగే ఆశ యూనియన్ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

ఆశాలకు కనీస వేతనం 26,000 చెల్లించాలి




**బెల్లంపల్లి అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సీఐటీయు కార్యాలయంలో కామ్రేడ్ గోమాస ప్రకాష్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎస్.సమ్మక్క ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ...ఆశా వర్కర్లుగా కొన్ని సంవస్త్రాలుగా పేదలకు వైద్యం అందిస్తూ,అనేక ఇబ్బందులు పడుతూన్నామన్నారు.కనీస వేతనం, ఉద్యోగ భద్రత,పెన్షన్ ఇన్సూరెన్స్ తదితర సౌకర్యాలు కల్పించాలని అనేక ఆందోళన పోరాటాలు చేసిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు.ఆశాల సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు,ప్రభుత్వాల విధానాలు నిరసిస్తూ మన హక్కుల సాధనకై జరిగే ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయు)3వ జిల్లా మహాసభలు అక్టోబర్ 25న మంచిర్యాల పట్టణంలో జరుగుతున్నాయి.కావున జిల్లాలోని అన్ని పీహెచ్సిల నుండి ఆశా వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి,చల్లూరి దేవదాస్ మండల కన్వినర్ తదితరులు పాల్గొన్నారు...

## ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ పార్టీకి జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో తగిన బుద్ధి చెప్పాలి....




**ఆలేరు అక్టోబర్ 16. (అఖండభూమి న్యూస్):** గత శాసనసభ ఎన్నికలలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆరోపించారు. గురువారం నాడు జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని బోరబండ డివిజన్ బూత్ ఇంచార్జిల సమన్వయ సమావేశంలో ఆమె పాల్గొని స్థానిక ఇంచార్జిలకు ఉప ఎన్నికల్లో పార్టీ శ్రేణులు చేయాల్సిన ప్రచార సరళిని వివరించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ ను కలిసినశుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్ర రెడ్డి, బూత్ ఇంచార్జిలు మల్లేష్, శ్రీలక్ష్మీ, సునీల్, రామ్మూర్తి, శౌకత్ అలీ, ఇర్ఫాన్, పూర్ణచందర్ రాజు, వెంకట చారి, మన్నె శ్రీధర్, అన్నారం గణేష్, మల్లా రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.....

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే




**ఆత్మకూరు ఎం అక్టోబర్ 16. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మకూర్ ఎం మండలంలోని లింగరాజుపల్లి, కూరేళ్ళ గ్రామలలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గురువారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతాంగం పండించిన ప్రతి దాన్యం గింజను కొనుగోలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇప్పటికే అన్ని చర్యలు తీసుకుందని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు చూసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## బీసీలకు అన్యాయం- తప్పదిక పోరాటం,

14న రాష్ట్ర బంద్ కు ప్రతి ఒక్కరు సహకరించాలని పిలుపు...

బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచంద్ర యాదవ్



**శేరిలింగంపల్లి అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంతో బీసీలకు తీరని అన్యాయం జరిగిందని బీసీ సంఘం అధినేత ఆర్.కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేస్తూ ఈనెల 14న రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ చూస్తూనే ఉన్నాం ఏళ్ల తరబడి బీసీలకు రాజకీయ అన్యాయం జరుగుతూనే ఉంది. ఇక బీసీలం ఒకరికొకరం చేతులు కలుపుకొని బీసీల రాజ్యాధికారం కోసం పోరాటం చేయడం తప్పదని అన్నారు. అన్యాయం జరుగుతుందని తెలిసి కూడా ఎదిరించకపోవడం బానిసత్వం అవుతుందని అన్నారు. ఇప్పుడు నువ్వు తల ఎత్తి ప్రశ్నించకపోతే జీవితం మొత్తం తరతరాలుగా తలవంచకు బతకాల్సిందే. నువ్వు బీసీ వా రా... బయటికి మనకు కావాల్సింది సాధించుకుందాం. బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలి. తద్వారా బీసీలకు రాజకీయ అధికారం రావాలి. నువ్వు కదలక పోతే నిన్ను కదలకుండా చేస్తారు. ఈనెల 14న నిర్వహిస్తున్న రాష్ట్ర బందును మనమందరం కలిసి విజయవంతం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ ఐకమత్యాన్ని చాటుదాం. మనమందరం ఐక్యంగా కలిసి పోరాడితేనే మన రిజర్వేషన్లు మనకు అమలవుతాయి. కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు డాక్టర్ అరుణ్ కుమార్, సీనియర్ బిసి నాయకులు రామస్వామి, కంటెస్టడ్ ఎమ్మెల్యే ఒంగోలు శ్రీనివాస్ యాదవ్, మరియు బీసీ సంఘాల నాయకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు

## రాజువ్ గృహకల్ప ఇండ్లను అక్రమించుకున్న. కొన్న. కఠిన నిబంధనలు ఇలా ఉన్నాయి.




**శేరిలింగంపల్లి అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** పేదలకు ఇచ్చిన రాజీవ్ గృహకల్ప ఇళ్లకు సంబంధించి అధికారులు తీసుకునే చర్యలు కొన్ని స్పష్టంగా ఉన్నాయి. లబ్ధిదారులు అర్హతలు పాటించకపోతే, లేదా ఇళ్లను అద్దెకు ఇవ్వడం, ఖాళీగా వదిలిపెట్టడం, లేదా బ్యాంకు రుణాలు చెల్లించకపోతే మొదలైన సందర్భాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తారు. అనర్హులను గుర్తించి నోటీసులు జారీ చేస్తారు. నోటీసుతో 15 రోజుల్లో రుణాలు లేదా ఇతర నిబంధనలు పాటించకపోతే, ఇళ్లను లేదా ఫ్లాట్లను స్వాధీనం చేసుకుంటారు. అలాగే, అక్రమ నిర్మాణాలు, అక్రమ వినియోగం ఉన్నప్పుడు కూడా స్థానిక హౌసింగ్ అధికారులు నోటీసులు మాజీ సబ్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌లు సమన్వయంతో జారీ చేసి, అవసరమైతే కఠిన చర్యలు తీసుకుంటారు. వాటిలో ఫ్లాట్ స్వాధీనం, అక్రమ నిర్మాణాల తొలగింపు వంటి చర్యలు ఉంటాయి.అధికారుల చర్యలుక్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, అనర్హులను గుర్తించి వారివద్ద ఉన్న ఇళ్లు వెనక్కు తీసుకొనడం.రుణాలు సకాలంలో చెల్లించని లబ్ధిదారులకు నోటీసులు జారీ చేయడంబీ గడువు ముగిసాక చెల్లించకపోతే ఇంటిని స్వాధీనం చేసుకోవడం.అర్హత లేని వారి ఫ్లాట్లను రద్దు చేసి, మళ్ళీ అర్హులైన వారికి కేటాయించడం.అక్రమ నిర్మాణాలు, అక్రమ వినియోగం ఉన్నట్లయితే సంబంధిత అధికారుల ఆధ్వర్యంలో నోటీసులు, ఫిర్యాదులు స్వీకరించడం, నిర్మాణాలను తొలగించడం.హౌసింగ్ శాఖ, బ్యాంకు మేనేజర్లు మరియు మున్సిపల్ కమిషనర్‌లతో కలసి ప్రత్యేక కమిటీలు వేసి, నియమాలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవడ%శీ%..ఈ ప్రక్రియల్లో అధికారుల అలసత్వం ఉన్న ఎడల, స్థానికులు ఫిర్యాదులు చేయవచ్చుబీ తద్వారా మరింత విచారణ జరిపించి అవసరమైన చర్యలు చేపడతారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీలో పాల్గొన్న

మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని




**చిలకలూరిపేట అక్టోబర్ 16 ( అఖండ భూమి న్యూస్):** స్థానిక మోటార్ వెహికల్ ఆఫీసర్,జీఎస్టీ అధికారులు సంయుక్తంగా ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పాల్గొని సూపర్ సేవింగ్స్ కరపత్రాలను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రతి కుటుంబానికి ఒక్క నిత్య అవసర సరుకుల ధరల్లోనే 7,8 వేల రూపాయలు భారం తగ్గుతుందని , అదేవిధంగా మోటార్ వెహికల్స్ టూ వీలర్స్ ప్రజలకు తాపీ వర్కర్స్ కిఇంకా ఆటో మొబైల్ , విద్యుత్ రంగాల్లో పని చేసి కార్మికులకు, డ్రైవర్లకు జీఎస్టీ తగ్గింపు వల్ల ఎంతోమేలు కలుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులు.మోటార్ వెహికల్ ఆఫీసర్. జీఎస్టీ అధికారులు పాల్గొన్నారు

# పోషకాహారం ద్వారానే ఆరోగ్యకరమైన జీవితం పొందవచ్చు....





ప్రభుత్వ విప్ బీర్ల....

**ఆత్మకూర్ ఎం అక్టోబర్ 16.(అఖండభూమి న్యూస్):** ప్రతి ఒక్కరూ పోషక ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారానే మెరుగైన ఆరోగ్యాన్ని పొందవచ్చునని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు ఈ పోషణ మహోత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించబడుతున్నాయి. ఈ సందర్భంగా ఆత్మకూరు మండల కేంద్రంలో పోషక మాసం ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం జరిపించి, సంప్రదాయ పద్ధతిలో చీరను, గాజులను, పూలను పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా జన్మించిన పిల్లలకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు, గర్భిణులు, బాలింతలు మరియు కిశోర బాలికల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు, ఆరోగ్య అవగాహన పెంపొందించడం చాలా అవసరమని తెలిపారు. అంగన్‌వాడీలలో మహిళలు, పిల్లలకు రాగి లడ్డూలు, మిల్లెట్స్ (చిరుధాన్యాలు), పండ్లు, ఆకుకూరలు వంటివి అందించి పోషకాహారం పై వారికి అవగాహన కల్పించడంలో అంగన్వాడీ టీచర్లు కీలకంగావ్యవహరించాలన్నారని కొనియాడారు. ఐసీడీఎస్ సిబ్బంది, ఆశా వర్కర్లు, తల్లిదండ్రులు, యువత, విద్యార్థులకు పోషకాహారం ఆవశ్యకతను వివరించాల్సిన బాధ్యతను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా 18న జరిగే రాష్ట్రముందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి

న్యాయస్థానాలను అడ్డం పెట్టుకొని బీసీల అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదు....

బిసి సంక్షేమ సంఘం, అఖిలపక్ష నాయకులు....




**ఆలేరు అక్టోబర్ 16. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ, శాసనమండలిలో ప్రత్యేక తీర్మానం చేసి, జీవో నెంబర్ 9 ని తీసుకువచ్చి, స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తున్న సందర్భంగా బీసీల అభివృద్ధిని ఓర్వలేని, అభివృద్ధినిరోధకులు కోర్టులను ఆశ్రయించి, బీసీలకు తీరని అన్యాయం చేశారని బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు పేరపు రాములు, నియోజకవర్గ కన్వీనర్ కవిడే మహేందర్ లు అన్నారు. గురువారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణ కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో జరిగిన అఖిలపక్ష నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీసీల 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 18న జరిగే రాష్ట్ర బంద్కు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. బీసీల రిజర్వేషన్లను అడ్డుకోవడం, బీసీల నోటికాడి ముద్దను గుంజుకోవడమేనని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించిన అనంతరం హైకోర్టు స్టే ఇవ్వడం బాధాకరమని చెప్పారు. ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ల సందర్భంగా సుప్రీంకోర్టు 50% సీలింగ్ను ఎత్తివేసిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. బీసీలు తమ న్యాయమైన వాట కోసం పోరాటాలలోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు మంగ నరసింహులు, చెక్క వెంకటేష్, రాచకొండ జనార్ధన్, పూల నాగయ్య, బొమ్మకంటి బాలరాజు, మంద సోమరాజు, పుట్ట మల్లేష్ గౌడ్, కాదూరి అచ్చయ్య, మోరిగాడి చంద్రశేఖర్, కందుల శంకర్, పద్మ సుదర్శన్, పరిగెల రాములు, నంద గంగేష్, రచ్చ రామ్ నరసయ్య, జంపాల దశరథ, భేతి రాములు, తుంగ కుమార్, చీరబోయిన కొమరయ్య, కొల్లూరి రాజయ్య, గుండు జగన్మోహన్, నల్లమాస తులసయ్య, బర్మ బాబు, దయ్యాల సంపత్, డొంకెన బిక్షపతి, ఎలుగల కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు....

# ప్రజల ఆశలు.. ఆకాంక్షలు నెరవేర్చే నియోజకవర్గ భవిష్యత్... మన ప్రత్తిపాటి శరత్ : టీడీపీనేతలు



నియోజకవర్గవ్యాప్తంగా కోలాహలంగా యువనేత శరత్ జన్మదిన వేడుకలు

రోగులకు పండ్లుపంపిణీ.. అనాథాశ్రమాలు, అన్నాక్యాంటీన్లలో అన్నదానం.. కేక్ కటింగ్ లతో తమ యువ నాయకుడి పుట్టిన రోజుని పండుగలా నిర్వహించిన పార్టీ శ్రేణులు

నిజాయితీ.. నిబద్ధత.. నిర్భయత్వం ప్రత్తిపాటి పుల్లారావు.. శరత్ ల రక్తంలోనే ఉన్నాయి: కూటమినేతలు

గూగుల్ ఒప్పందాన్ని స్వాగతిస్తూ ముఖ్యమంత్రి, మంత్రి లోకేశ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన పార్టీ శ్రేణులు

**చిలకలూరిపేట అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** తండ్రి తగ్గ తనయుడిగా ప్రజాసేవలో రాణిస్తూ.. సాంకేతిక పరిజ్ఞానం.. వినూత్న ఆలోచనలతో నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తూ తనదైన శైలిలో జనం మెచ్చే నిబద్ధత కల భావి నాయకుడిగా ప్రత్తిపాటి శరత్ రాణిస్తున్నారని నియోజకవర్గ టీడీపీ,కూటమి పార్టీల నేతలు కొనియాడారు. ఎప్పటికైనా ఆయన నియోజకవర్గ ప్రజల ఆశలు..ఆకాంక్షలు.. ఆశయాలు నెరవేర్చే భవిష్యత్ ప్రతినిధిగా నిలుస్తారని వారు తెలిపారు.గురువారం తమ అభిమాన యువనాయకుడి పుట్టినరోజుని పురస్కరించుకొని వారు నియోజకవర్గ వ్యాప్తంగా ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంతో పాటు మండల కేంద్రాలు, గ్రామాల్లో శరత్ బాబు జన్మదినాన్ని పార్టీ శ్రేణులు ప్రజల సమక్షంలో పండుగలా నిర్వహించారు. దానిలో భాగంగా గురువారం పట్టణంలోని అనాథశ్రమాలు, అన్నాక్యాంటీన్లలో తొలుత కేక్ కట్ చేసిన కూటమి పార్టీల ప్రధాన నాయకులు, అనంతరం అన్నదానం నిర్వహించారు. టీడీపీ యువజన విభాగం నేతలు, సభ్యులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న నేతలు మాట్లాడుతూ..గత ప్రభుత్వం శరత్ బాబుని వ్యక్తిగతంగా టార్గెట్ చేసి, తప్పుడుకేసులతో ఇబ్బంది పెట్టిందన్నారు. మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుని నేరుగా ఎదుర్కొనే ధైర్యంలేకనే నాటి పాలకులు ఆయన కుమారుడిని ఇబ్బంది పెట్టి, శునకానందం పొందారని నేతలు ఆగ్రహం వ్యక్తంచేశారు. తప్పుడు కేసులు... తప్పుడు ఆరోపణలతో చివరకు ఏమీ సాధించలేకపోయారని, నిజాయితీ.. నిబద్ధత.. నిర్భయత్వం అనేవి ప్రత్తిపాటి పుల్లారావు, ప్రత్తిపాటి శరత్ బాబుల రక్తంలోనే ఉన్నాయన్నారు.

**గూగుల్ ఒప్పందాన్ని స్వాగతిస్తూ..**

గూగుల్ ఏఐహబ్.. డేటా సెంటర్ ఏర్పాటు రాష్ట్ర సాంకేతిక రంగంలో నూతన అధ్యాయమని, దాని సాకారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ చేసిన కృషి అసామాన్యమని నియోజకవర్గ టీడీపీ నేతలు పలువురు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. గూగుల్ తో రాష్ట్రప్రభుత్వం చేసుకున్న ఒప్పందాన్ని స్వాగతిస్తూ.. ప్రత్తిపాటి శరత్ బాబు జన్మదినంలో భాగంగా తెలుగుయువత, ఐటీడీపీ విభాగాలు క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాల్లో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు గట్టినేని విజయ్ సాయి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు,తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మురుకొండ మల్లిబాబు.షేక్ అజరుద్దీన్.అబ్దుల్ మజీద్.తెలుగు యువత నాయకులు నిమ్మకాయల ప్రసాద్ ,షేక్ కరిముల్లా. బేరింగ్ నాగూర్.మైనార్టీ నేతలు షేక్ బాజీ,రియాజ్, అల్లాబక్షు. సుభాని. ముల్లా కరీముల్లా.ఐటీడీపీ నాయకులు మరేళ్ల అప్పారావు, మున్సిపల్ కౌన్సిలర్లు,బేరింగ్ మౌలాలి . కునాల ప్రమీల.కొత్త కుమారి.జంగా సుజాత. పార్వతి, తెలుగు మహిళా నాయకులు, క్లస్టర్ ఇంచార్జి లు టీడీపీ లో వివిధ హోదాలలో ఉన్న నాయకులు, బిజెపి జనసేన నేతలు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం నియోజకవర్గం అభివృద్ధి చేయాలి. టి యు సి ఐ ఉమ్మడి జిల్లాఅధ్యక్షులు వై ఆశీర్వాదం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఎమ్మెల్యే బుడ్డారాజశేఖరరెడ్డికివినతిపత్రం





**శ్రీశైలం అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం నియోజకవర్గం. పరిధిలో ఉన్న శ్రీశైలం పుణ్యక్షేత్రానికి దేశ ప్రధానినరేంద్ర మోడీ వస్తున్న సందర్భంగా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం వారిని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ప్రధానంగా ఆత్మకూరు, దోర్నాల శ్రీశైలం ఘాట్ రోడ్లు విస్తీర్ణ చేయాలని. దోర్నాల శ్రీశైలంచెక్ పోస్ట్ లో సమయాన్ని. ఉదయం 6 గం:కు ఐదు' గంటలకు తగ్గించాలని. రాత్రి 9 గంటలది 10 గం':పెంచాలని గం:కు. సుండి పెంట ప్రభుత్వ హాస్పిటల్ నందు మహిళా గైనకాలజీ డాక్టర్ నిర్మించాలని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సుండిపెంటలో మంచినీటి సమస్య రోడ్లు రోడ్లు గోతులు గోతులుగాఉన్నాయని కొత్త రోడ్ల నిర్మాణం చేపట్టాలని. సుండి పెంట గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులకు 9 నెలలు జీతాలు రాకవారి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే జీతాలు ఇవ్వాలని కనీసం పని భద్రత పిఎఫ్ ఈపీఎఫ్ ఆరోగ్య భద్రత వారికి లేదని. అది కల్పించాలని. చెంచు గిరిజన్లో అభివృద్ధి కోసం బడ్జెట్ ఏర్పాటు చేయాలని వారి సమస్యలు పరిష్కరించాలని.. శ్రీశైలపుణ్యక్షేత్రంలో పరిధిలో శానిటేషన్ తోట మాలీల తో పాటు అనేక రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరికీ కనీస వేతన చట్టాన్నిఅమలు చేసి కార్మికులకు అనుకూలంగా వేతనాలు పెంచాలని శ్రీశైలం నియోజకవర్గం అభివృద్ధి కోసం బడ్జెట్ కేటాయించి సుండి పెంట అభివృద్ధి చేయాలని ప్రజా సమస్యలు పరిష్కరించాలని వారిని కోరడమైనది స్పందించిన ఎంపీ ఎమ్మెల్యే ఈ సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యలను పరిష్కరిస్తామని వారు తెలిపారు వారిని కలిసిన వారిలో టి యు సి ఐ శీను మల్లికార్జున. శిక్షావలి నాగ మల్లికార్జున. బాబు.వెంకన్న శ్రీ భ్రమరాంబ పార్వతితదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకున్న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

## రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్








**శ్రీశైలం అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భ్రమరాంబ గెస్ట్ హౌస్ నుండి బయలుదేరి నంది మండపం సర్కిల్ ద్వారా దేవాలయ ప్రాంగణంలోని గంగాధర మండపం వైపు పయనమయ్యారు. నంది మండపం సర్కిల్ నుండి గంగాధర మండపం వరకు మార్గమంతా దాదాపు 8,000 మంది శివసేవకులు కాషాయ వస్త్రధారణలో నిలబడి హర హర మహాదేవ అంటూ ప్రధానమంత్రి కి ఘన స్వాగతం పలికారు. దేవస్థానం ప్రధాన ద్వారం వద్ద వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి భారత ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కి విభూతి, కుంకుమ ధరింపజేసి ప్రదక్షిణాకార మార్గంలో ఆలయ అంతర్భాగానికి ఆహ్వానించారు. అనంతరం మొదట ధ్వజస్తంభ నమస్కారం, శివ సంకల్పం, అనంతరం రత్నగర్భ గణపతి పూజ నిర్వహించారు. తరువాత మూలవిరాట్ శ్రీ మల్లికార్జున స్వామి జ్యోతిర్లింగానికి ఏకవార రుద్రాభిషేకం, బిల్వార్చన, పుష్పార్చన, మహా మంగళ హారతి, మంత్రపుష్పాలతో భక్తిశ్రద్ధలతో దర్శనం చేశారు. తదుపరి నందీశ్వర దర్శనం చేసి, అర్చకులచే స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం సరస్వతి నది అంతర్వాహినిగా ప్రసిద్ధి చెందిన మల్లికాగుండం వద్ద శ్రీ స్వామివారి గర్భాలయ శిఖర దర్శనం చేసుకున్నారు. ఆ తర్వాత ప్రధానమంత్రి శ్రీ భ్రమరాంబ అమ్మవారి ముఖ మండపంలో ఆదిశంకరాచార్యులు ప్రతిష్ఠించిన శ్రీ చక్రమునకు ఖడ్గమాలతో కుంకుమార్చన నిర్వహించి, షోడశోపచార పూజలు భక్తిశ్రద్ధలతో ఆచరించారు. అనంతరం అమ్మవారి హారతి స్వీకరించారు. తరువాత వేదాశీర్వచన మండపంలో వేద పండితులు చతుర్వేద ఆశీర్వచనం చేసి, అమ్మవారి తీర్థప్రసాదాలను ప్రధానమంత్రి కి సమర్పించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రికి శ్రీ స్వామి, అమ్మవార్ల చిత్రపటాలు మరియు శేష వస్త్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భారత ప్రధానమంత్రి కిఅందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి గణియా ,జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ గారు, జాయింట్ కలెక్టరుసి.విష్ణు చరణ్ అడిషనల్ ఐజి ఆకే రవి కృష్ణ,పోలీసు ఉన్నతాధికారి అధి రాజ్ సింగ్ రాణా,ఆలయ ఈఓ శ్రీనివాసులు తదితర అధికారులు ప్రధానమంత్రిని అనుసరించి పాల్గొన్నారు.

# రవాణా శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ వాహనాల ర్యాలీ

**రవాణా, లాజిస్టిక్ రంగానికి సూపర్ గిఫ్ట్ ఇచ్చిన కూటమి ప్రభుత్వం... జ్యోతుల నవీన్**





**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో రవాణా శాఖ నిర్వహించిన సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్ మోటార్ సైకిల్, ఆటోలతో అవగాహన ర్యాలీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీని ప్రారంభించారు. అనంతరం కాకినాడ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కాశీ విశ్వేశ్వర రావు అధ్యక్షతన జరిగిన సభలో నవీన్ ప్రసంగిస్తూ ఈరోజు దేశ ప్రజలందరికీ ఉపయోగపడేలా తీసుకొచ్చిన జీఎస్టీ 2.0 వల్ల ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని దీనిపై అందరూ ప్రచారం నిర్వహించాలని అన్నారు. రవాణా, లాజిస్టిక్ రంగానికి కూటమి ప్రభుత్వం సూపర్ గిఫ్ట్ ఇచ్చిందని వాహనాల కొనుగోలు, నిర్వహణ ఖర్చు తగ్గిందని, సులభమైన పన్ను వేగవంతమైన రవాణాకు ఈ జీఎస్టీ 2.0 ఉపయోగపడుతుందని దీనివల్ల శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ ఏర్పడుతుందని అన్నారు. అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ కాశీ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ సరుకు రవాణాకు గతంలో 28% జిఎస్టి ఉంటే ఇప్పుడు 18 శాతానికి తగ్గించారని, బస్సులు మినీ బస్సులు గతంలో 28% ఉంటే ఇప్పుడు 18 శాతానికి తగ్గించారని రైలు మల్టీ మోడల్ రవాణాకు గతంలో 12 శాతం జీఎస్టీ ఉంటే ఇప్పుడు ఐదు శాతానికి తగ్గించారని ట్రాక్టర్లు గతంలో 12 శాతం ఉంటే ఇప్పుడు ఐదు శాతానికి తగ్గించాలని తగ్గించాలని వాహనాలు విడిభాగాలు మరియు ఇతర వ్యాపార కొనుగోలు పై జిఎస్టి తగ్గించడం జరిగిందని దీనివల్ల సరళమైన పన్ను విధానంతో తక్కువ ఖర్చుతో పూర్తి సామర్థ్యంతో సేవలందించే అవకాశాలు అందరికీ కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎస్వీఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, ఎంపీపీ తోట రవి, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, మారిశెట్టి రాధా, పాలకుర్తి సురేష్, రేఖ బుల్లి రాజు, బోండా రాజేష్ పీలా మహేష్, వాణిజ్య పన్నుల శాఖ అధికారులు దుర్గారావు, రాజా, జగ్గంపేట లోగల ఐదు ఆటో యూనియన్ అధ్యక్షులు గుంపాన దొరబాబు, వట్టిపల్లి దుర్గాప్రసాద్, రాయుడు వెంకటరమణ, కేదాసు రాజు, మంజెటి సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు చీకట్ల నాగరాజు, బి సూరిబాబు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలకోసమే బీబీసీ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు




**బీబీసీ ఇనిస్టిట్యూట్ వ్యవస్థాపకుడు రత్నప్రసాద్..**

**ఈనెల 23 నుంచి డీఎస్సీ టెట్ శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నట్లు వెల్లడి..**

**అమలాపురం అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** అంబేడ్కర్ కోనసీమ ప్రాంతంలో ఉత్తమ విద్యాబోధనతోపాటు పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించేందుకు బీబీసీ ఇనిస్టిట్యూట్ కృషిచేస్తుందని ఆ సంస్థ వ్యవస్థాపకులు సరెళ్ల రత్నప్రసాద్ అన్నారు. అమలాపురంలోని గొల్లగూడెంలో ఉన్న బీబీసీ ఇనిస్టిట్యూట్ వద్ద ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోటీ పరీక్షలకు అభ్యర్థులు శిక్షణ కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, పోటీపరీక్షల అభ్యర్థులు ఎంతో వ్యయ ప్రయాసలతో అనేక ఇబ్బందులు పడేవారని దీనిని దృష్టిలో పెట్టకునే కోనసీమప్రాంత వాసిగా కోనసీమ జిల్లా కేంద్రం అమలాపురంలో బీబీసీ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేశానన్నారు. అందరికీ అందుబాటులో బీబీసీ ఇనిస్టిట్యూట్ రాకతో పోటీ పరీక్షల అభ్యర్థులకు ఆర్థిక భారం తగ్గడంతోపాటు అత్యున్నత స్థాయి సదుపాయాలతో సీనియర్ ఫ్యాకల్టీల ద్వారా సమగ్ర శిక్షణ కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. బీబీసీ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేసిన తరువాత కేవలం ఏడాది వ్యవధిలోపే ఇంతవరకు 11 మంది కానిస్టేబుళ్లు, ఇద్దరు బ్యాంకు పరీక్షలు, నలుగురు డీఎస్సీ అభ్యర్థులు, ఇతర పోటీ పరీక్షల్లో మరో అయిదుగురు క్వాలిపై అయ్యి ఉద్యోగాలు సాధించారని వెల్లడించారు. తాజాగా ఇనిస్టిట్యూట్‌లో డీఎస్సీ అభ్యర్థులకోసం టెట్ బ్యాచ్ ను ప్రారంభించామని, ఈ శిక్షణ తరగతులు అక్టోబర్ 23నుంచి ప్రారంభం కానున్నట్లు రత్నప్రసాద్ వెల్లడించారు. ఈశిక్షణ ఇచ్చేందుకు అవనిగడ్డ నుంచి కె.సత్యానంద రెడ్డి, ఏ.నారాయణరావు తదితర సీనియర్ ఫ్యాకల్టీలు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. బీబీసీ ఇనిస్టిట్యూట్‌లో డిజిటల్ క్లాస్ రూమ్‌లు, రోజూవారీ టెస్ట్‌లు, సకాలంలో సిలబస్ పూర్తిచేయడంతోపాటు అభ్యశించేందుకు ఏసీ స్టడీ హాల్ సదుపాయం కూడా కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. పోటీ పరీక్షల్లో అంబేడ్కర్ కోనసీమ జిల్లా కీర్తి పతాక ఎగిరేలా బీబీసీ ఇనిస్టిట్యూట్ నిరంతరం కృషిచేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. దీనికి అందరి సహకారం అభ్యర్థిస్తున్నట్లు రత్న ప్రసాద్ ఆకాంక్షించారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**యర్రగొండపాలెం ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ సిఐ సిహెచ్ శ్రీనివాసులు**




**యర్రగొండపాలెం అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** మద్యం లైసెన్స్ కలిగిన దుకాణదారులు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలని యర్రగొండపాలెం ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ శాఖ సిఐ సిహెచ్ శ్రీనివాసులు అన్నారు.పట్టణంలోని స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో గురువారం మద్యం దుకాణదారులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్టమర్లకు మద్యం విక్రయించే ముందు బాటిల్ మీద ఉన్న క్యూఆర్ కోడ్ ను తప్పనిసరిగా స్కానింగ్ చేసిన తర్వాతే విక్రయాలు జరపాలని,కస్టమర్లకు ప్రభుత్వం నాణ్యమైన మద్యం అందించేందుకు ఎక్సైజ్ సురక్షా యాప్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారని అన్నారు.ఈ యాప్ ద్వారా మద్యం బాటిల్ పై ఉన్న కోడ్ స్కాన్ చేస్తే మద్యం నాణ్యమైదో కాదో అని తెలుస్తోందని,మద్యం తయారు,నాణ్యత తెలుస్తోందని తెలిపారు.యర్రగొండపాలెం సర్కిల్ స్టేషన్ పరిధిలో యర్రగొండపాలెం,పుల్లలచెరువు,త్రిపురాంతకం మండలాల్లో మద్యం దుకాణాలు నిర్వహించే యజమానులు తప్పనిసరిగా తమ షాపులో విక్రయించే మద్యం నాణ్యమైనదేనని తెలిపే బోర్డులు ప్రతి మద్యం దుకాణంలో ఏర్పాటు చేయాలని తెలిపారు.కస్టమర్లు విశ్వాసంతో కొనుగోలు చేసేలా దుకాణాల యజమానులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి రోజు మద్యం నిల్వలు,నాణ్యత,దుకాణం రికార్డుల తనిఖీలు చేస్తామని చెప్పారు.మద్యం రకాలు, కోడ్‌లు,విక్రయాల వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలించనున్నట్లు తెలిపారు.ఎవరైనా నకిలీ మద్యం విక్రయించిన,మద్యం గుర్తించిన షాపు లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే మద్యం విక్రయించాలని చెప్పారు.దుకాణాల ద్వారా బెల్టు షాపులకు అక్రమంగా మద్యం సరఫరా చేసిన,గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహించిన,సంబంధిత మద్యం దుకాణాల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# పెదకోటలో అదికర్మయోగి అభియాన్ గ్రామసభ.

**పివిటీజి గ్రామాలకు మహార్ధశ!**

**అభివృద్ధి పనులకు తీర్మాణం.**



**అనంతగిరి, అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** అనంతగిరి మండలం, పెదకోట పంచాయతీ కేంద్రంలో సర్పంచ్ ఎస్. అన్నపూర్ణ దేవి ఆధ్వర్యంలో ఆది కర్మయోగి అభియాన్ గ్రామ సభ గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...వెనుకబడిన గ్రామాల అభివృద్ధిని లక్ష్యంగా తీసుకుని ప్రధానమంత్రి దిశానిర్దేశంలో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ సందర్భంగా సెక్రటరీ విజయకుమార్ మాట్లాడుతూ...గ్రామాభివృద్ధి కోసం ప్రాథమిక అవసరాలైన రక్షిత మంచినీటి,గృహ నిర్మాణం,సీసీ రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ,స్మశాన వాటిక అభివృద్ధి వంటి పలు అభివృద్ధి పనులను గ్రామానికి అందించడమేనని ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. పంచాయతీ పరిధిలో ఎంపిక చేసిన ఆరు గ్రామాల్లో ముందుగా అక్కడే గ్రామసభలు నిర్వహించి, గ్రామానికి,గిరిజనులకు కావాల్సిన పనులను వారి భాగస్వామ్యంతో గురించమన్నారు, అనంతరం పెదకోట పంచాయతీ కేంద్రంలో ఎంపిక చేసిన గ్రామాల ప్రజలు హాజరై గ్రామ సభలో మాడ్రెబు, తునిషిబు,వెలమామిడి, గుమ్మంతి,పాటిపల్లి, రేగులపాలెం గ్రామాలనుండి వినతులు స్వీకరించి పంచాయతీ గ్రామ సభలో తీర్మానం చేశామని తెలిపారు.తయారు చేసిన తీర్మాణాల నీవేదికను జిల్లా కలెక్టర్ తో పాటు ఆయా శాఖల అధికారులకు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ విజయకుమార్, మాజీ సర్పంచ్,జె.దేముడు,టీడీపీ పంచాయతీ పార్టీ ప్రధాన కార్యదర్శి కె.గణేష్,జనసేన కార్యకర్త జె.గణేష్,ఫీల్డ్ అసిస్టెంట్ భైరవ మూర్తి, విఓఏ,కె.ఈశ్వరరావు,వార్డు సభ్యులు,సచివాలయ సిబ్బంది,మాడ్రెబు, తునిషిబు,వెలమామిడి, పాటిపల్లి,చిడివలస, రేగులపాలెం గ్రామాలకు ప్రజలు పాల్గొన్నారు.

# మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన.



**జి.మాడుగుల, అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** పోలీసుల ఆద్వర్యం నిర్వహించిన మెగా మెడికల్ క్యాంప్ కు విశేష స్పందన లభించింది. గురువారం మద్ది గరువు వారపు సంతలో కరిగిన వైద్య శిబిరానికి విశాఖ పట్నం నుండి వైద్యులు వచ్చి గిరిజనులకు వైద్య సేవలు అందించచారు. ఈ వైద్య శిబిరంలో వివిధ రోగాలకు సంబంధించిన 700 మంది వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు.పాడేరు డీఎస్పీ సహబాజ్ అహ్మద్ జి.మాడుగుల సీఐ శ్రీనివాస్ రావు, ఎస్సై షణ్ముఖరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. వైజాగ్ మహాత్మా గాంధీ క్యాన్సర్ ఆసుపత్రి నుండి ప్రత్యేక వైద్య బృందం రోగులను పరీక్షనిర్వహించారు. ఈ కార్యక్రమంలో జి.మాడుగుల ఎంపీపీ లోంబోరి అప్పలరాజు, వివిధి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# యానం భారతీయ జనతాపార్టీ మాజీ ప్రెసిడెంట్ మాగాపు సుబ్బారావు ఆకస్మిక మృతి.



**యానం అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** యానం శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్ సన్నిహితుడు,కుల మతాలకు అతీతంగా అందరినీ కలుపుకుని స్నేహభావంతో ఆప్యాయంగా పలకరించే మహోన్నత వ్యక్తి,తనదైనశైలిలో ప్రజలకోసం పోరాటం చేసిన ప్రజానాయకుడు అనురాగం-అప్యాయత మంచితనానికి మారుపేరుగా నిలిచిన, ఎవరికైనా కష్టంవస్తే ముందుండి ఆపన్నహస్తం అందించే ఆపద్బాంధవుడు-ఎవరికి సమస్యవచ్చినా అది తన సమస్యగా భావించి పరిష్కారం చూపిన మహామనిషి. సేవలో సత్యం- స్నేహంలో నిబద్ధత, యానాం రీజెన్సీ కార్మికులు తమసమస్యలపై పోరాటం చేసినప్పుడు కార్మికులకు అండగా నిలబడి ఆర్థికంగా సహకారం చేసిన మహోన్నతుడు యానం భారతీయ జనతాపార్టీ మాజీ ప్రెసిడెంట్ మాగాపు సుబ్బారావు గురువారం ఆకస్మిక మృతి..సుబ్బారావు భౌతికాయానికి సంతాపం తెలిపిన యానం శాసనసభ్యులు గొల్లపల్లి శ్రీనివాస అశోక్,యానాం నియోజవర్గ ప్రజలు కనకాలపేట గ్రామ ప్రజలు,స్నేహితులు పలు కార్మికసంఘాలు, నివాళులర్పించారు.

# ఏమి సాధించారు అని జి. ఎస్. టి. సంబరాలు



**రాజమహేంద్రవరం అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** కేంద్రం లో మోదీ సర్కార్ కు , ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు కూటమి సర్కార్ కు ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉన్నాయా ! అనిపిస్తుంది . ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా , విభజ హామీలు సాధించి నట్టు " జి. ఎస్.టి. " సంబరాలు ఏమిటి ! మోదీ రాజకీయ ప్రచారం కోసం చేసిన వందల కోట్ల ఖర్చు ఆంధ్ర రాష్ట్రంలో అనేక అవసరాలు తీరతాయని గ్రహించలేరా ! మతి చెలించిన చంద్రబాబు కూటమి సర్కార్ ఆంధ్ర రాష్ట్ర వెన్నుముక ను విరిచేస్తుంది . మోదీ దృష్టిలో ఆంధ్రప్రదేశ్ లో పాలకులు లేరు పాలెగాళ్ళు మాత్రమే వున్నారు అనే అహంతో ఆంధ్రప్రదేశ్ లో మోదీ ఉపన్యాసాలు చెల్లుతున్నాయి . ఆంధ్ర పౌరుషం లేని పాలకులు ఆంధ్రప్రదేశ్ కు అవసరమా ! అవినీతి కుంబకోణాలకు వ్యసన పరులు ఢిల్లీ పాలకులకు బానిసలు నేడు ఆంధ్రప్రదేశ్ ప్రధాన పాలకులుగా చెల్లుబాటు అవుతున్నారు . ఎన్నాళ్ళు సాగునో ఈ వైభోగం వేచి చూడాలి ..

# నాలెడ్జ్ అసెస్ మెంట్ పరీక్షలలో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ.



**యానం/తాళ్ళరేవు అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** సుంకరపాలెం శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు దేశవ్యాప్తంగా జరిగిన కేఏటి(నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్) పరీక్షలు 75 మంది రెండవ దశకు అర్హత సాధించి విజయభేరి మ్రోగించారు.ఈ పరీక్షను 6వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఫిజిక్స్-మ్యాథ్స్-కెమిస్ట్రీ సబ్జెక్టులు నిర్వహించారు.దేశవ్యాప్తంగా జరిగిన ఈ కేఏటి పరీక్షలలో అత్యధికంగా రికార్డుస్థాయిలో సుంకరపాలెం శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు రెండవదశకు అర్హత సాధించి ప్రభంజనం సృష్టించారు.ఇందులో భాగంగా యంఎటి పరీక్షలో -27మంది, పిఎటి పరీక్షలో-22 మంది, సిహెచ్ఎటి పరీక్షలో -26 మంది మొత్తం-75 మంది విద్యార్థినివిద్యార్థులు అర్హత సాధించి విజయకేతనం ఎగురవేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి గిరిధర్ మాట్లాడుతూ విద్యారంగంలో జరిగే ఏపోటీ పరీక్షలలోనైనా శ్రీచైతన్య విద్యార్థిని విద్యార్థులు ఎప్పుడు ముందంజలో ఉంటారని కొనియాడారు.ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ -ఎజియం యం.వి సురేష్, కాకినాడ రీజినల్ ఇంచార్జ్ పి.గోపినాథ్ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్- విజయలక్ష్మి గిరిధర్, సుంకరపాలెం డీన్ టి. వెంకటరత్నం,యానాం డీన్ యం.శేషగిరిరావు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం దేవస్థానం శ్రీశైలంలోసాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలం అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో చెన్నారెడ్డి మరియు వారి బృందం, అనంతపురం వారిచే భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గణేశప్రార్థన, శివశివ శంకరాఅరుణాచలశివ,లింగాష్టకం,శ్రీశైల శివమయం, పార్వతీరమణ,మహేశాగౌరీశా, నల్లమల కొండలలో మొదలైన పలు భక్తిగీతాలను,భజనకీర్తనలను చెన్నారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి,పుల్లారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి,నాగేశ్వరరెడ్డి, రామచంద్రారెడ్డి, జనార్ధన్‌రెడ్డి,శంకరరెడ్డి, రాజగోపాలరెడ్డి తదితరులు ఆలాపించనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి.శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# నేడు ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో ప్రజా గ్రీవెన్స్.....!



**చిలకలూరిపేట అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గ ప్రజలకోసం శుక్రవారం ఉదయం 9.30 గంటలకు మాజీ మంత్రి ,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు క్యాంప్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ వర్గాల సమాచారం అందించారు,ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజల వివిధ ప్రజా సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు స్వయంగా స్వీకరిస్తారనీ దరఖాస్తు లేనివారు క్యాంప్ కార్యాలయంలోనే దరఖాస్తులు వ్రాసి సమర్పించవచ్చునని. ప్రజల సమస్యల పరిష్కారం కోసం వెంటనే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది కావున ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

# సూపర్ జిఎస్టీ,సూపర్ సేవింగ్స్ పై అవగాహనా ర్యాలీ



**యర్రగొండపాలెం అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** మార్కాపురం రవాణా శాఖ మోటార్ వెహికిల్ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ డి జస్వంత్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో ఆటోలు,ద్విచక్ర వాహనాలతో సూపర్ జిఎస్టీ,సూపర్ సేవింగ్స్ పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వాహనాల విక్రయాలపై తగ్గిన జిఎస్టీ పన్నుల వివరాల గురించి తెలిపారు.ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం ఏఎంసి చైర్మన్ చేకూరి సుబ్బారావు పాలుగోని మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన నూతన జిఎస్టీ పన్నుల తగ్గింపు విధానం ద్వారా పేద,మధ్యతరగతి కుటుంబాలతో పాటు రవాణా,లాజిస్టిక్స్ రంగాలకు,వాహనాల వినియోగదారులకు ఎన్డీయే ప్రభుత్వం ఆర్థిక వెసులుబాటు కల్పించిందని అన్నారు.ప్రజల ఆర్థిక పరిస్థితిని గమనించి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ తోడ్పాటు అందించేందుకు కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు పెరుమాళ్ళ మల్లికార్జున రావు,నాయకులు చిట్యాల వెంగళ రెడ్డి,పోట్లు గోవిందు,మంత్రు నాయక్, తోట మహేష్ నాయుడు, బివి సుబ్బారెడ్డి,కంచర్ల సత్యనారాయణ గౌడ్,మస్తాన్ వలి,వెంకట్రావు గౌడ్,కిషోర్,వెంకటేశ్వర్లు గౌడ్,రవాణా శాఖ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

అఖండ భూమి

శుక్రవారం 17-10-2025

## అవసరమున్న వార్డులో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టండి

-2500 చెల్లించి, అనుమతితో టపాకాయల స్టాల్స్ పెట్టుకోవచ్చు..

-మున్సిపల్ కార్యాలయంలో అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణ అభివృద్ధికి టి యు ఎఫ్ ఐ డి సి నిధులు 47 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పనులు చేపట్టాలని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో గురువారం అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రాజకీయాలకు సంబంధం లేకుండా 36 వార్డుల్లో ఎక్కడ రోడ్డు, డ్రైనేజీ అవసరమందో అధికారులు నిర్ణయించిన చోట రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం పనులు చేపట్టాలన్నారు. దీపావళి సందర్భంగా స్టాల్స్ పెట్టుకునేవారు ప్రభుత్వం ఫీజు 2500 చెల్లించి ఏసీపి, మున్సిపల్, అగ్నిమాపక అధికారులతో మాట్లాడి అనుమతి తీసుకొని మధ్యవర్తుల ప్రమేయం లేకుండా తక్కువ ధరలకు మినీ స్టేడియంలో స్టాల్స్ ఏర్పాటు చేసుకోవచ్చని అన్నారు.

## కడీలు మరియు ఫినిషింగ్, లభించును !!!

**అర్వపల్లి అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్):** సూర్యాపేట జిల్లా,అర్వపల్లి మండలం, ఒక్క కడికి 380 రూపాయలు, చొప్పున ట్రాన్స్పోర్ట్ మరియు పెన్సిన్ చుట్టడం మాదే అన్న 100 కడిలకు 38000 రూపాలు కావలసిన వారు, ప్రోప్రియేటర్ : షేక్ అజ్మల్ భాష,ఈ నంబర్ కాల్ చెయ్యండి 7032853842...



## సదాశివపేట పట్టణంలో హనుమాన్ నగర్ లో నూతన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మంజూరు.

-ఎన్.శంకర్,

మండల విద్యాధికారి,సదాశివపేట మండలం.




**అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్):** సదాశివపేట పట్టణంలో గల వార్డ్ నెంబర్-8, హనుమాన్ నగర్ లో నూతనంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మంజూరు కావడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలియజేశారు. కాలనీలో నూతనంగా మంజూరు కాబడిన మన పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులను చేర్పించాలని కాలనీ వాసులకు,విద్యార్థుల తల్లిదండ్రులకు, ప్రజా ప్రతినిధులకు, అంగన్వాడీ టీచర్లకు మరియు ఆత్మీయులందరికీ కోరడం జరుగుతుందని తెలిపారు. స్థానికంగా ఉన్న అంగన్వాడి కేంద్రలో కొంత మంది విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడడం జరిగిందని, ఎక్కువ మంది విద్యార్థులను చేర్పించి, స్థానికంగా ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు ఇట్టి మహా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇది మనందరి భాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్స్ శ్రీకాంత్, సుజాత, ఎంఆర్సి స్టాప్ అక్బర్,రాజేశ్వర్,అంగన్వాడి టీచర్ సంగీత మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

## మందకృష్ణ మాదిగ అన్నను.. కలిసిన : పెరిక అంజయ్య...

**నల్గొండ అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు మా ముద్దుబిడ్డ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి 30 ఏళ్ల సుదీర్ఘ,వర్గీకరణ పోరాటాన్ని గౌరవించి మా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి,మన ప్రియతమ నాయకులు, తెలంగాణ రాష్ట్ర రోడ్లు %డ% భవనాలు, సినిమాటోగ్రఫీ గౌరవ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..ఏ బి సి డి వర్గీకరణ చేయించి ఆ పొలాలను మాదిగలకు అందించిన సందర్భంగా మరియు అన్నగారికి పద్మశ్రీ అవార్డు వచ్చిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా అధికార ప్రతినిధి పెరిక అంజయ్య గారు నాయకులు రెడ్డపాక విజయ్ గారు తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు..



## నేడు ఆర్మూర్లో ఎమ్మెల్యే పైడి పర్యటన..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి శుక్రవారం ఆర్మూర్ పట్టణంలో పర్యటించి ఉదయం 9:30 గంటలకు పట్టణంలోని వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ కమిషనర్ రాజుతో కలిసి పరిశీలిస్తారు. 11:30 కు మార్కెట్ కమిటీలు మొక్క జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు. 12:30 కు మండల పరిషత్ కార్యాలయంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి-షాదీ ముబారక్ కార్యక్రమంలో పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తారని ఈ కార్యక్రమాలకు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని రాకేష్ రెడ్డి వర్గీయులు కోరారు.

## బిజెపిలో చేరిన గంగరాజుల భూపతి..

-పార్టీ కండువా వేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణానికి చెందిన గంగరాజుల భూపతి గురువారం అంకాపూర్ లోని ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి నివాసంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మందుల బాలు ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ జాగృతికి రాజీనామా చేసి బిజెపి పార్టీలో చేరినట్లు భూపతి తెలిపారు. అనంతరం భూపతి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించడానికి కష్టపడి పని చేస్తానని హామీ ఇచ్చారు. పార్టీలో ఆహ్వానించిన ఎమ్మెల్యేకు, మందుల బాలుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నూతుల శ్రీనివాస్ రెడ్డి, జెస్సు అనిల్, బిజెపి జిల్లా కార్యదర్శి పోల్కం వేణు, పట్టణ ఉపాధ్యక్షుడు దోండి ప్రకాష్, బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు ఉదయ్ గౌడ్, సంతోష్ తదితరులు ఉన్నారు.



## మృతుల కుటుంబాలకు బియ్యం అందజేసిన బీర్ల ఫౌండేషన్....





**ఆలేరు అక్టోబర్ 16. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని రాఘవాపురం గ్రామానికి చెందిన కందుల యాదగిరి, గౌడ మహిపాల్ లు ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా మృతుల కుటుంబాలను పరామర్శించి, బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆరే ప్రశాంత్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మేకల ఉపేందర్, నాయకులు సాయబోయిన కృష్ణారి, కర్రె స్వామి, బండ శ్రీశైలం, తాళ్ల సాంబరాజు, సిద్ధులు, గణేష్, సత్యనారాయణ, క్రాంతి, రాజు, కరుణాకర్, అనిల్, వంశీ, అభి, మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# బదిలీ పై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘన సన్మానం.



విద్యార్థులు ఉపాధ్యాయులు చూపిన బాటలో పయనించాలి.



**పుల్లలచెరువు, అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థులు ఉపాధ్యాయులు చూపిన బాటలో పయనించాలని పుల్లల చెరువు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వెంకట ప్రభు అన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు వై.శ్రీనివాసరెడ్డి బదిలీ పై వెళ్తున్న సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు ఆయనను గురువారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా విద్యార్థులు,ఉపాధ్యాయులు ఆత్మీయ వీడ్కోలు పలికారు.శ్రీనివాసరెడ్డి ని సాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జి.వెంకట ప్రభు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు విద్యార్థినీ,విద్యార్థులను తమ సొంత బిడ్డలుగా భావించి మంచి మనసుతో విద్యను అందిస్తారన్నారు.పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలన్న తపన ప్రతి ఒక్క ఉపాధ్యాయుడిలో ఉంటుందన్నారు.తల్లిదండ్రుల తర్వాత పిల్లలకు క్రమశిక్షణ తో చదువు నేర్పుతారన్నారు.భావి తరాలను తీర్చిదిద్దే బాధ్యత గురువులదేనని,జిల్లా కలెక్టర్ హోదాలో ఉన్నా, మరొక హోదాలో వున్నా వారందరు చిన్నతనంలో గురువుల వాడే విద్య నేర్చుకున్నారని ఆయన అన్నారు.గురువులు చూపిన బాటలో పాయనించినపుడే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆయన అన్నారు.విద్యాకమిటీ చైర్మన్ కె.కృష్ణయ్య మాట్లాడుతూ,2014 లో ఈ పాఠశాలకు వచ్చిన తర్వాత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను గమనించి రోజుకు 8 గంటలపాటు 9 10 తరగతి పిల్లలకు విద్యానందించారన్నారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం శ్రీనివాసరెడ్డి చేసిన కృషి ప్రసంశనీయమన్నారు.ఆయన బదిలీ పై వెళ్లడం బాధాకరమన్నారు.పాఠశాలనుండి ఐదు మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో మహమ్మద్ ఖాసీం,విద్యాకమిటీ చైర్మన్ కృష్ణయ్యమండల టిడిపి కన్వీనర్ పయ్యావులప్రసాద్,సీనియర్ నాయకులు గజ్వ ల్లి.భాస్కరరావు,ఉపాధ్యాయులు ఎం.కోటేశ్వరరావు,ఎం.లక్ష్మీనారాయణ,ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మునుగోడులో డి.సి.సి అధ్యక్షుడి ఎంపిక పై అభిప్రాయ సేకరణ..

**మునుగోడు అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్):** డిసిసి అధ్యక్షులు గా బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,ఓసి ఎవరిని ఎంపిక చేసిన మద్దతిస్తామని,రాజ్ గోపాల్ రెడ్డి గారికి అధిష్టానం ఇచ్చిన మాటను కూడా నిలబెట్టుకోవాలని ఏకవాఖ్య తీర్మానం..జన్మతః నేను కాంగ్రెస్ పార్టీ,పుట్టిన నాటి నుండి నా రక్తంలోనే కాంగ్రెస్ పార్టీ ఉంది,కాంగ్రెస్ పార్టీలోనే ఉంటా..పార్టీ కోసం ఆస్తులు అమ్ముకొని పార్టీని బ్రతికించడానికి పనిచేసిన వ్యక్తిని..కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పి ఎక్కడ చెయ్యి చాప లేదు కష్టకాలంలో కమిట్మెంట్తో కాంగ్రెస్ పార్టీ జెండాను బతికించే విధంగా పనిచేసిన వాన్ని..రాజధానికి కూతవేడు దూరంలో ఉన్న మునుగోడు వెనకబడే ఉంది..దశాబ్దాలుగా మునుగోడులో అభివృద్ధి జరగకుండా అన్యాయం జరిగింది..ఇప్పటికి ఇంకా అన్యాయం జరుగుతూనే ఉంది..ఏఐసిసి పెద్దలు ఎవరిని డిసిసి అధ్యక్షులుగా ఎంపిక చేసిన మాకు అభ్యంతరం లేదు..కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు...నల్గొండ జిల్లా కాంగ్రెస్ వల్లనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయింది..రాజగోపాల్ రెడ్డి గారు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని పేరున్న నేత,ఆయన స్థాయికి మంత్రి పదవనేది తక్కువే,అంతకు మించిన కేపాసిటీ ఉన్న నేత..మీ ఓపికకు తగ్గ ప్రతిఫలం ఖచ్చితంగా లభిస్తుంది..అధిష్టానానికి మీ ఆవేదనను మీ కోరికను తెలియజేస్తాను..నేను తిరిగిన ఏ నియోజకవర్గంలో కూడా ఇక్కడ ఉన్న కాంగ్రెస్ పార్టీపై ప్రేమ ఎక్కడ కూడా చూడలేదు..విశ్వరంజన్ మహంతి,ఏఐసీసీ మాజీ జనరల్ సెక్రటరీ..తెలంగాణలో క్రేజీ ఫాలోయింగ్ ఉన్న లీడర్ రాజగోపాల్ రెడ్డి గారు..నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలు కోరికను రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్తాం..ఎమ్మెల్సీ శంకర్ నాయక్ సంఘటన సృజన్ అభియాన్ లో భాగంగా డిసిసి అధ్యక్షుని ఎంపిక కొరకు నియోజకవర్గంలోని ముఖ్య నాయకుల అభిప్రాయం తీసుకోవడానికి



ఈరోజు మునుగోడుకు ఏఐసిసి మాజీ జనరల్ సెక్రటరీ బిశ్వరంజన్ మహంతితో పిసిసి పరిశీలకులు వచ్చారు..మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలు నాయకులతో డిసిసి అధ్యక్షుని ఎంపికకు సంబంధించి అభిప్రాయాన్ని తీసుకున్నారు..నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రతి ఒక్క నాయకుడు ముఖ్య కార్యకర్త ఏఐసీసీ బీసీ ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,ఓసిలలో ఎవరిని డిసిసి అధ్యక్షులుగా ఎంపిక చేసిన మా మద్దతు ఉంటుందని,దాంతోపాటు అధిష్టానం మునుగోడు నియోజకవర్గానికి ఇచ్చిన కమిట్మెంట్ కూడా నిలబెట్టుకోవాలని కుండ బద్దలు కొట్టినట్టు ఏకవాఖ్య తీర్మానాన్ని తెలిపారు ఈ సందర్భంగా కొందరు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో వున్నపుడు రాజగోపాల్ రెడ్డిగారు పార్టీని బ్రతికించారని గుర్తు చేశారు..2009 నుండి ఈరోజు వరకు ప్రతిపక్షాలకు ఎదురొడ్డి కాంగ్రెస్ పార్టీ జెండాను నిలబెడుతున్నాడని,మొన్నటికి మొన్న ఎంపీ ఎన్నికల్లో ఎవరికీ తెలియని అభ్యర్థిని ఎంపీగా గెలిపించి



సత్తా చాటాడని అన్నారు..ఎంపీగా గెలిపించి వస్తే మంత్రి పదవి ఇస్తానని అధిష్టానం హామీ ఇచ్చి హామీను నిలబెట్టుకోలేదన్న విషయాన్ని ఏఐసిసి మాజీ జనరల్ సెక్రెటరీకి తెలిపారు..మంత్రి పదవి ఇచ్చి మాట తప్పిన విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లాలని పలువురు ముఖ్య నాయకులు తమ ఆవేదనను ఆయన దృష్టికి తీసుకెళ్లారు..రాజగోపాల్ రెడ్డి గారు రెండు తెలుగు రాష్ట్రాలలో పేరున్న నాయకుడని,ఆయన స్థాయికి మంత్రి పదవి చిన్నదని,ఇంకా పెద్ద పదవులు అధిష్టించే సత్తా ఉన్న నాయకుడని విశ్వరంజన్ మహంతి కొనియాడారు..ఖచ్చితంగా మీ ఆవేదనను రాహుల్ గాంధీ గారి దృష్టికి తీసుకెళ్తానని,మీ ఓపికకు తగ్గ ప్రతిఫలం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు..తెలంగాణ రాష్ట్రంలో క్రేజీ ఫాలోవర్స్ ఉన్న నాయకుడు రాజగోపాల్ రెడ్డి గారిని,ఆయనకు అధిష్టానం ఇచ్చిన హామీని నిలబెట్టాలని ఏఐసిసి ప్రతినిధి ద్వారా రిపోర్ట్ పంపిస్తామని ఎమ్మెల్సీ,ప్రస్తుత డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ అన్నారు..ఈ సమావేశంలో ఏఐసిసి మాజీ జనరల్ సెక్రెటరీ బిశ్వరంజన్ మహంతితోపాటు ఎమ్మెల్సీ శంకర్ నాయక్,పిసిసి పరిశీలకులు,జిల్లా కాంగ్రెస్ నాయకులు,నియోజకవర్గ వ్యాప్త ముఖ్య నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు...

# 18న రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతు




-బీసీలు 56 శాతం ఉంటే రిజర్వేషన్లు 42 శాతమా..?

-నూతన బిసి అట్రాసిటీ చట్టాన్ని చేయాలి..

-విలేకరుల సమావేశంలో ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఈరవత్రి రాజశేఖర్..

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ అక్టోబర్ 15 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 14న జరిగే రాష్ట్ర బంద్ కు ఈఆర్ ఫౌండేషన్ చైర్మన్, సి ఎ రాజశేఖర్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఆర్మూర్ ప్రెస్ క్లబ్ భవనంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బంద్ కు పార్టీలకతీతంగా బహుజనులు ముందుకు వచ్చి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. బీసీలు అనాదిగా అణచివేతకు గురి కావడంతో పాటు సామాజికంగా, ఆర్థికంగా, భౌతికంగా వెనుకబడిన బహుజనులను జనాభా ప్రాతిపాదికన విద్య, ఉద్యోగాలతో పాటు రాజకీయాలలో రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కులగనన చేసి 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే ఉన్నత వర్గాలు బహుజనులకు వ్యతిరేకంగా ఉన్నారన్నారు. రాజ్యాంగంలో 50 శాతం కంటే అధికంగా రిజర్వేషన్లు ఇవ్వవద్దని చట్టంలో ఎక్కడా లేదన్నారు. రాష్ట్రంలో బీసీల జనాభా 56 శాతం ఉంటే 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. బీసీలు వాస్తవాలను గ్రహించి మనకు వ్యతిరేకించే వారిని గుర్తించి రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. రాబోయే రోజుల్లో విద్యావంతులు, మానవత మానవతా దృక్పథం కలిగి ఉన్న వారిని చట్ట సభలకు పంపించాలన్నారు. నూతన బీసీ అట్రాసిటీ చట్టాన్ని తీసుకురావాలని ఆయన కోరారు. బీసీలలో అణచివేతకు గురవుతున్న వారికి ఈ చట్టం రక్షణగా ఉంటుందన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ అట్రాసిటీ చట్టం గురించి చర్చించి చట్టం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇయర్ ఫౌండేషన్ సభ్యులు అర్గుల్ సురేష్, నారా గౌడ్, రాంప్రసాద్, కొండి రామచందర్, కర్తన్ నవీన్, నూకల శేఖర్, ఆర్ నవీన్, ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు,

# ఈ నెల 18న బీసీ సంఘాలు తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంధుకు సిపిఐ బెల్లంపల్లి పట్టణ సమితి సంపూర్ణ మద్దతు

**బెల్లంపల్లి అక్టోబర్ 16(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ సీపీఐ కార్యాలయంలో ఈ నెల బిసి సంఘాలు తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బందు సందర్భంగా బెల్లంపల్లి పట్టణ కార్యాలయం బాసెట్టి గంగారం విజ్ఞాన్ భవన్ లో బెల్లంపల్లి పట్టణ సిపిఐ,బీసీ హక్కుల సాధన సమితి నిర్వహించిన విలేకరుల సమావేశంలో పట్టణ కార్యదర్శి ఆడపు రాజమౌళి మాట్లాడుతూ...బీసీలకు 42 శాతం రిజర్వేషన్ రాకుండా రెడ్డి సామాజిక వర్గం బీజేపీ అడ్డుపడటం తగదన్నారు.రెడ్డి సామాజిక వర్గం హైకోర్టులో వేసిన పిటిషన్ వాపస్ తీసుకుని

### హైకోర్టు స్టేను వెంటనే రద్దు చేయించి

బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకారం ఎన్నికలు నిర్వహించాడానికి దోహదపడాలన్నారు.బీసీ సంఘాలు ఈ నెల 18న తలపెట్టిన తెలంగాణా రాష్ట్ర బంద్ కు బెల్లంపల్లి పట్టణ భారత కమ్యూనిస్టు పార్టీ పూర్తి మద్దతు తెలియజేస్తుందన్నారు.పార్లమెంటులో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తున్నట్లుగా వెంటనే చట్టాన్ని చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే విధంగా జీవో9ను తీసుకొచ్చి షెడ్యూల్ను ప్రకటించినా, కేంద్రంలో అధికారంలో వున్న బీజేపీ ప్రభుత్వం ఆమోదించనందున స్థానిక సంస్థల ఎన్నికలు ఆగిపోయినాయని, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తున్నట్లుగా చట్టం తీసుకొచ్చి బీసీలకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.కేంద్రములో అధికారంలో




ఉన్న బిజెపి ప్రభుత్వం కేవలం మతతత్వ రాజకీయాలను అనుసరిస్తూ,అగ్రవర్ణాలకే పెద్ద పీట వేస్తూ, బీసీలను విస్మరిస్తోందని వారు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినా,కేంద్ర ప్రభుత్వం వల్ల ఆగిపోయిందని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 9వ షెడ్యూల్ ప్రకారం చట్టాన్ని చేసి బీసీలు కూడా ప్రజా ప్రతినిధులుగా ఎన్నికయ్యే అవకాశం కల్పించాలని వారు కోరారు.బీసీలను ఇంకెన్నాళ్లు వెనకబడేస్తారని వారిని కూడా రాజకీయంగా ఎదిగే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈనెల 18న తలపెట్టిన బందును విజయవంతం చేయడానికి వ్యాపార వర్గాలు,ఆర్టీసి బస్సులు, బ్యాంకులు,ఆటోలు,సినిమా హాల్లు అన్ని వర్గాలు సహకరించగలరని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్,జిల్లా సమితి సభ్యులు రత్నం రాజన్న,మేకల రాజేశం,పట్టణ కార్యవర్గ సభ్యులు బియ్యాల ఉపేందర్,బొంకురి రామచందర్,పులిపాక స్వామి దాస్. తదితరులు పాల్గొన్నారు...

## సివిల్ వివాదాలలో పోలీసులు తల దూర్చవద్దు....

గీత దాటితే రేటు తప్పదు....

పోలీసులకు డిజిపి శివధర్ రెడ్డి ఆదేశాలు....



**హైదరాబాద్ అక్టోబర్ 16. (అఖండభూమి న్యూస్):** రాష్ట్రంలోని పోలీసులు సివిల్ వివాదాలలో తల దూర్చవద్దని డిజిపి శివధర్ రెడ్డి ఆదేశించారు. గురువారం నాడు హైదరాబాదులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన వివేకల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సివిల్ వివాదాలను పరిష్కరించిన పోలీస్ స్టేషన్లు, సంబంధిత అధికారులపై తక్షణమే వేటు పడుతుందని హెచ్చరించారు. హోంగార్డు నుండి ఐపీఎస్ అధికారి వరకు ఎవరు సివిల్ వివాదాల్లో తల దూర్చవద్దని కోరుతూ రాష్ట్ర పోలీసులను ఉద్దేశించి రాసిన అంతర్గత లేఖలో ఆయన పేర్కొన్నారు. సివిల్ వివాదాలు సివిల్ కోర్ట్ల పరిధిలోకి వస్తాయన్న సంగతి ప్రతి పోలీస్ కు తెలుసునని గుర్తు చేశారు. అయినా వాటిపై దృష్టి సాధించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని తేల్చి చెప్పారు. పోలీస్ యూనిఫామ్ అవినీతి కలిసి ఉండకూడదు ఆయన స్పష్టం చేశారు. అవినీతి, అక్రమాలపై కేసులు నమోదు చేసి, న్యాయస్థానం ముందు నిలబెట్టాల్సిన పోలీసులే, అవినీతికి పాల్పడితే ప్రజలలో నమ్మకం పోతుందని అన్నారు....

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది

టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్....



**హైదరాబాద్ అక్టోబర్ 16. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం చేసిన కృషిని, నిబద్ధతను అడ్డుకునేందుకు కొంతమంది చేసిన కుట్ర ఫలితంగా న్యాయస్థానాలు స్టే విధించడం బాధాకరమని టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారం నాడు హైదరాబాదులోని గాంధీభవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జేఏసీ తలపెట్టిన బందుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని చెప్పారు. ఈ బందులో కాంగ్రెస్ నాయకులందరూ పాల్గొంటారని తెలిపారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని హామీ ఇచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీలకు రాజకీయంగా మోసం చేసిందని ఆరోపించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, బీసీ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు....

# మతసంస్థల ఆదాయం సమానత్వ దృష్టితో పునర్ పరిశీలన అవసరం!





దేవాలయాల నిధులు ప్రభుత్వానికి, కానీ చర్చిలు మసీదులు స్వతంత్రంగా ఎందుకు? ప్రజలలో చర్చనీయాంశం.

**న్యూఢిల్లీ అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** భారతదేశం సెక్యులర్ రాజ్యంగా ఉన్నప్పటికీ, మతసంస్థల ఆర్థిక వ్యవహారాల్లో సమానత్వం పాటించాలన్న డిమాండ్ మళ్లీ మిన్నంటింది. దేశవ్యాప్తంగా ఉన్న హిందూ దేవాలయాల ఆదాయం, దానం, హుండీ లెక్కలు రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉంటే ు క్రిస్టియన్ చర్చిలు, ముస్లిం మసీదుల ఆదాయం మాత్రం స్వతంత్రంగా నిర్వహించబడుతుండటం భక్తవర్గాలలో అసంతృప్తికి దారితీస్తోంది. "సమాన మత స్వతంత్రత ఉంటే, సమాన ఆర్థిక నియంత్రణ కూడా ఉండాలి" %-% ప్రజా అభిప్రాయం

**సామాజిక విశ్లేషకులు అంటున్నారు:** "ప్రతి మత సంస్థా ప్రజల దాన ధర్మంతో నడుస్తోంది. దేవాలయాల ఆదాయం ప్రభుత్వానికి వెళ్తే, చర్చిలు %-% మసీదుల ఆదాయం కూడా అదే విధంగా ప్రజా అభివృద్ధికి వినియోగమవ్వాలి. లేదంటే ఇది సమానత్వ సూత్రానికి విరుద్ధం."

**ప్రస్తుత పరిస్థితి ఒక చూపులో:** మత సంస్థ ఆదాయం నియంత్రణ ప్రభుత్వం హస్త వినియోగం జరగాలి. హిందూ దేవాలయాలు ప్రభుత్వ ఆధీనంలో అవును పలు అభివృద్ధి కార్యక్రమాలు ముస్లిం మసీదులు వక్ఫ్ బోర్డు పరిమిత మతపర సేవలు క్రిస్టియన్ చర్చిలు స్వతంత్ర బోర్డులు లేదు సంఘ సేవా కార్యకలాపాలు "అన్ని మతాలకు ఒకే చట్టం %-% ఒకే నిబంధనలు!" %-% ప్రజల డిమాండ్

**పండితులు అభిప్రాయపడుతూ అన్నారు:** 'భారతదేశం సర్వమత సమభావం అనే తాత్విక సిద్ధాంతాన్ని పాటించాలి. కాబట్టి ప్రభుత్వం అన్ని మతసంస్థల ఆదాయంపై సమానమైన నియంత్రణ విధించే చట్టాన్ని ఆలోచించాలి. ఈ విధంగా నిధులు పారదర్శకంగా ప్రజా అభివృద్ధికి వినియోగించబడచ్చు."

**ప్రజల ప్రశ్నలు:** దేవాలయాల ఆదాయం ప్రభుత్వానికి వెళ్తే, చర్చిలు %-% మసీదుల ఆదాయం ఎందుకు కాదు? అన్ని మతాలు సెక్యులర్ దేశంలో సమానమైతే ఆర్థిక వ్యవస్థలో వ్యత్యాసం ఎందుకు? భక్తుల దాన ధర్మం ప్రజా సేవకు మలచకూడదా?



**అఖండ భూమి వ్యాఖ్య:** భారతదేశం "సర్వమత సమభావం" అనే సూత్రంపై నడుస్తుంది. సమాజంలో నిజమైన సెక్యులరిజం, సమానత్వం నిలవాలంటే ు అన్ని మత సంస్థల ఆదాయం వినియోగంపై పారదర్శక విధానం తప్పనిసరి. ప్రభుత్వం ఒకే చట్టంతో అన్ని మత సంస్థల ఆదాయ నియంత్రణను సమానంగా చేయగలిగితే, అది ప్రజల విశ్వాసాన్ని బలోపేతం చేస్తుంది.

# జిల్లాలో శీతలావస్థలో ఉన్న దేవాలయాలకు ప్రభుత్వం దృష్టి సారించాలి





పునరుద్ధరణ చర్యలు తీసుకోవాలని భక్తుల విజ్ఞప్తి

**కర్నూలు ప్రత్యేక ప్రతినిధి అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** కర్నూలు జిల్లాలోని మండలం గ్రామ పరిధిలో శీతలావస్థలో ఉన్న పలు చారిత్రక దేవాలయాలు ప్రస్తుతానికి నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. శతాబ్దాల చరిత్ర కలిగిన ఆలయాలు భక్తుల రాకపోకలు తగ్గిపోవడంతో మూలమూలల్లో చెట్లు మొలిచాయి, గోడలు పాడైపోయాయి. కొన్నిచోట్ల విగ్రహాలు దెబ్బతిన్నాయి. భక్తులు, స్థానిక ప్రజలు చెబుతున్నదేమంటే ు "ప్రభుత్వం ఈ ఆలయాలను గుర్తించి పునరుద్ధరించాలి. చారిత్రక విలువ కలిగిన ఈ క్షేత్రాలు సాంస్కృతిక వారసత్వంగా నిలవాలంటే తక్షణ చర్యలు అవసరం" అన్నారు.

**భక్తుల డిమాండ్:** శీతలావస్థలో ఉన్న దేవాలయాలను గుర్తించేందుకు ప్రత్యేక సర్వే చేయాలి. పునరుద్ధరణ నిధులు కేటాయించి శిథిలావస్థలో ఉన్న ఆలయాలను రక్షించాలి. రహదారి మార్గాలను సరిచేసి భక్తుల రాకపోకలకు సౌకర్యం కల్పించాలి. ఆలయ పరిసరాలు అసాంఘిక కార్యకలాపాలకు వేదిక కాకుండా భద్రతా చర్యలు తీసుకోవాలి.

**స్థానికుల సలహాలు సూచనలు:** "దేవాలయాలు కేవలం పూజా స్థలాలు మాత్రమే కావు, అవి మన సంస్కృతికి ప్రతీకలు. ఈ పవిత్ర స్థలాలు నిర్లక్ష్యం చెంది శిథిలాలుగా మారకముందే ప్రభుత్వం చొరవ తీసుకోవాలి" అని గ్రామ పెద్దలు కోరుతున్నారు. ప్రభుత్వం ఆలయాల పునరుద్ధరణ, రోడ్ల నిర్మాణం, లైటింగ్ సదుపాయాల కల్పనపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## పారదర్శక రెవిన్యూ పాలనే లక్ష్యంగా పనిచేయాలి అదనపు కలెక్టర్ నగేష్

గ్రామ పాలన అధికారులు సాదా బైనామా ఎంక్వైరీ పటిష్టంగా అమలు చేయాలి.

చేగుంట మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

**అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** అదనపు కలెక్టర్ నగేష్ తహసీల్దార్్ర్యాలయంలో సమావేశ నిర్వహించి గ్రామ పాలన అధికారుల పనితీరు, ముఖ్యంగా గ్రామ పాలనాధికారులు సాదా బై నామ ఎంక్వైరీ పటిష్టంగా అమలు చేయాలని, తాసిల్దార్ కార్యాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు,అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యాలయ రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయంలో భూ సమస్యలపై పరిష్కారానికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. మోడ్యూల్ లో ఉన్న అన్ని రకాల దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని , అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ , శివ ప్రసాద్, ఆర్. ఐ సంతోష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన బీర్ల....



**బొమ్మలరామారం అక్టోబర్ 16. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, బొమ్మలరామారం మండలంలోని మేడిపల్లి గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ కొమరాజు కరుణాకర్ ప్రమాదవశాత్తు మరణించిన విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గురువారం నాడు కరుణాకర్ నివాసానికి వెళ్లి, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గ్రామానికి చెందిన ర్యాకల వెంకటేష్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఆయన వెంకటేష్ నివాసానికి వెళ్లి, పరామర్శించి, బీర్ల ఫౌండేషన్ సహకారంతో ఆర్థికసహాయాన్ని అందజేశారు. అనంతరం మండలంలోని మర్యాల గ్రామానికి చెందిన కమలమ్మ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ఆయన ఆమె నివాసానికి వెళ్లి, కమలమ్మ పార్థివ దేహం పై పూలమాలలు వేసి, నివాళులర్పించారు.యువజన కాంగ్రెస్ నాయకులు వడ్లకొండ కరుణాకర్ కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఆయన కరుణాకర్ నివాసానికి వెళ్లి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం అందజేసిన బీర్ల....



**యాదగిరిగుట్ట అక్టోబర్ 16 (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని శారాజిపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కళ్లెం అండాలు కిష్టయ్యల కుమార్తె వివాహానికి బీర్ల ఫౌండేషన్ చైర్మన్, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల అనిత ఆర్థిక సహాయం అందజేశారు.....

## అందోల్ మండల్ చాముండేశ్వరి బ్రిడ్జి వద్ద ఉలపాటి చెందిన రాములు మంజీరా నదిలోకి దూకేశాడ్

**అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** అందోల్ మండల్ రోడ్ గ్రామానికి చెందిన పెద్ద గొల్ల రాములు సన్నాఫ్ మల్లేశం కులం గొల్ల వృత్తి కూలి పని గత ఒక సంవత్సరం ఇతనికి ఇద్దరు కొడుకులు పెద్ద కొడుకు కైనా పెద్ద గొల్ల జగన్ వయస్సు 17 సంవత్సరాలు వృత్తి ఇంటర్ ఫస్ట్ ఇయర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ శంకర్పల్లి నందు చదువుతున్నాడు తేదీ 16 10 2025 ఉదయం 7 కాలేజీకి వెళ్తానని ఇంట్లో నుండి వెళ్ళాడు మధ్యాహ్నం మూడు గంటల సమయం లో చాముండేశ్వరి వద్ద బ్రిడ్జి పై నుండి మంజీరా నదిలోకి దూకినడు ఈ సంగతి బామ్మర్ది ఫోన్ ద్వారా తెలుసుకున్నాడు

## నిజాయితీ చాటిన ప్రయాణికుడు మరియు సంగారెడ్డి డిపో ఆర్టీసీ సిబ్బంది



**అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు మధ్యాహ్నం సంగారెడ్డికి చెందిన బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఎంప్లాయ్ వసుధ ప్రకాష్ భార్యాభర్తలు వారు సికింద్రాబాద్లో వాళ్ళ మునుమనుమరాలు పెళ్లి కోసం 39 తులాల బంగారం కొనుక్కొని జూబ్లీ బస్టాండ్ నుండి తిరిగి సంగారెడ్డి బస్సులో వస్తుండగా వారు కూర్చున్న సీటు పక్కన పడిపోయింది వారు ఇంటికి వెళ్లి చూసుకొనే వరకు పర్సు పడిపోయింది అని విషయం గమనించలేదు అదే బస్సులో ఉన్న కొరంపల్లి కి చెందిన ప్రయాణికుడు సిహెచ్ దుర్గయ్య అనే ప్యాసింజర్ ఆ పర్స్ ని గమనించి కండక్టర్కు శ్రీధర్ రెడ్డి కి అందజేయడం జరిగింది ఈ పర్స్ నీ సంగారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ ఉపేందర్ గారి సమక్షంలో సంబంధిత ప్రయాణికులు వసుధ ప్రకాష్ దంపతులకు అందజేసి చేయడం జరిగింది.

## నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోళ్లు జరగాలి

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆర్థిక ఆసరాను వెంటనే అందించాలి

నిర్మాణాల పురోగతి ని ఆన్లైన్ లో వెంటనే నమోదు చేయాలి

పాపన్నపేట్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

పొడిచిన పల్లి గ్రామంలోని ఫ్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి పనులను

క్షేత్రస్థాయిలో పరిశీలించిన జ-కలెక్టర్ రాహుల్ రాజ్



**అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ కొనుగోళ్లు జరగాలని,దశల వారీగా జరిగే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబందించిన బిల్లులు వెంటనే లబ్ధిదారులకు అందేలా క్షేత్ర స్థాయి లో అధికారులు కృషి చేయాలనీ లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు గురువారం పాపన్నపేట మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని,ఇందిరమ్మఇండ్ల నిర్మాణ పురోగతి పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు కొనుగోళ్లు జరగాలని... ఏ కేంద్రం లోను ఎలాంటి సమస్య రాకూడదని అధికారులకి తెలిపారు తేమ శాతాన్ని సరిగ్గా నిర్ధారించాలని...కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు . కొనుగోలు కేంద్రలాలో సమస్య లు ఏమైనా ఎదురైతే తమ దృష్టి కి తీసుకవస్తే... తప్పకుండ పరిష్కరిస్తామని అక్కడ ఉన్న రైతులకు కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు వచ్చిన ధాన్యం వివరాలను , గన్ని సంచులకు సంబందించిన వివరాలని, రిజిస్టర్ లను, ఆన్లైన్ ప్రక్రియ ను ఈ సందర్బంగా కలెక్టర్ పరిశీలించారు. నాణ్యతగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరగాలని జిల్లా కలెక్టర్ అధికార ఆదేశించారు. పొడిచిన పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో ఉన్న వారికి బిల్లులు సకాలంలో అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాల శాఖ ద్వారా అందించాలి

రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి



**అక్టోబర్ 16 (అఖండ భూమి న్యూస్):** నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాలా శాఖ ద్వారా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ లోని రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి కార్యాలయం నుండి ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు-కలెక్టర్లు, సహాయ ఎన్నికల అధికారులు, తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ నూతనంగా ఓటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరికి తపాలా శాఖ ద్వారా ఓటర్ గుర్తింపు కార్డులను పంపిణీ చేయాలని తెలిపారు. ఓటరు జాబితాలో 100 సంవత్సరాల వయసు కలిగిన ఓటర్లను గుర్తించి వారి వయసును తగిన ఆధారాలతో సమర్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఫారం 6, 7, 8 దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి లిజిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్ ఆర్డీ వో లు, మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తహసీల్దార్ లు పాల్గొన్నారు

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559